ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) భీమునిపట్నం

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly Magazine**

సంపుటి 1 | మే 2023 | సంచిక 10




















**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

www.dietvsp.in

## లోపలి పేజీలలో......


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| SELF Programme | 3 |
| My School Library | 4 |
| ZPHS, నక్కపల్లి లైబ్రరీ | 5 |
| సాహితీవేత్తలు-ఆసక్తికర అంశాలు | 6 |
| Demo Teaching Practice | 9 |
| Donkey in the well | 9 |
| English Fest | 10 |
| Painter -Story | 11 |
| Intelligence | 12 |
| జలియన్ వాలాబాగ్ సంస్మరణ | 12 |
| నేను ఉపాధ్యాయుణ్ణి | 13 |
| చిన సూరి పద్యాలు | 14 |
| బాబు జగజీవన్ రామ్ జయంతి | 15 |
| అంబేద్కర్ జయంతి | 16 |
| శ్రీ శ్రీ జయంతి | 17 |
| జాతీయ సాంకేతిక దినోత్సవం | 18 |
| ఎందాడలో గ్రాడ్యుయేషన్ డే | 21 |
| వెంకుపాలెం స్కూల్ డే | 22 |
| DIET in SCERT | 22 |
| సాగర తీర పరిశుభ్రత | 23 |
| బైజుస్ టాబ్స్ పై శిక్షణ | 24 |
| పాఠశాలల సందర్శనలు | 25 |
| జీవ వైవిధ్యం | 29 |
| వేసవి శిక్షణలు | 30 |
| పేరెంట్స్ మీటింగ్స్ | 31 |
| DIET in Press | 32 |


## *Principal's Message*

It will be an immense pleasure for releasing yet another edition of our monthly E magazine of D.I.E.T., Bheemunipatnam for the month of May 2023. April 2023 has witnessed many educational activities focusing more on Examinations like SSC, Summative and Classroom Based Assessment. It become very hectic month in the educational sector of our institute as well as in the district. Teachers worked with their fullest strength to prepare the children for SSC public examinations. The D.El.Ed students have also become busy in preparing for their English Day celebrations titled English Fest 2023 in the third week of April. The IV semester students have successfully completed their Mid Semester examinations, witnessed Demo Lessons, Participated in TLM workshops, Lesson Plan development workshops. The II Semester students have successfully completed their first spell of Teaching Practice. This month the DIET lecturers along with the D.E.O. madam, RJDSE madam and myself have visited many schools for academic monitoring.

April Month is a historical month as this month gave scope for celebrating the legendary personalities birth anniversaries like Dr. B.R. Ambedkar, Babu Jagajivan Ram, Legendary poet Srirangam Srinivasa Rao, William Shakespeare etc. DIET has observed the JallianWala Bagh massacre day.

The DIET faculty has done the courses of NISHTHA 4.0 in which they have enrolled. DIET has provided online orientation to more than 5000 teachers in the erstwhile district on the usage & maintenance of BYJUS tabs in different spells. The DIET faculty has participated in the DIKSHA online orientation by SAGRA A.P. The DIET faculty has extended their resource support in developing



the module foe the induction training for the newly recruited teachers. The DIET staff and the students have participated in the beach cleaning programme as usual on the 30th of April at Jodugullapalem beach. Hope will also be busy like this in the month of May also.

*... U. Manikyam Naidu*


**Bheemili DIET Samachara Sravanthi Monthly Magazine**

**Editorial Board**

Chief Editor
Sri. U. Manikyam Naidu,
Principal

**Editor**
**Sri. Ravi Gotteti,**
Lecturer in ICT & Phil.

**Members**

Sri. L. Sudhakar,
Lecturer

Sri. G.G.S. Nageswar Rao,
Lecturer

Smt. J. Madhavi,
Lecturer

Kum. P. Meghana,
Student Teacher
Mr. P. Vishnu Vardhan,
Student Teacher
Kum. Chandrika,
Student Teacher
Kum. B. Pavani,
Student Teacher
Mr. P. Ananda Rao,
Student Teacher

Photographers:
Mr. V. Satwik,
Student Teacher
Kum. M. Mahalakshmi
Student Teacher

# సంపాదకీయం

ప్రతి ఉపాధ్యాయుడు ఒక మహాశక్తి. సమాజాన్ని మార్చగల శక్తియుక్తులు ఉపాధ్యాయుడు సొంతం. పిల్లల ప్రవర్తన, మనోవిజ్ఞాన శాస్త్రం, విద్యా తత్వశాస్త్రంలో శిక్షణ పొంది, విద్యార్థి మూర్తిమత్వం పై నిర్మాణాత్మక ముద్ర వేయడానికి అన్ని విధాల అర్హుడు నేటి ఉపాధ్యాయుడు. మరి ఆ ఉపాధ్యాయుడు ఏ ఏ సందర్భాలలో తన మెదడుకు పదును పెట్టి విద్యార్థి పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతున్నారో అవగతం చేసుకోవాలి. కంటెంట్ ను, ఫార్ములాస్ ను, అభ్యసనా పద్ధతులను విద్యార్థికి పరిచయం చేస్తాడు. అభ్యాసంలో విద్యార్థి సందేహాలను నివృత్తి చేస్తూ ఉంటాడు. నైతిక విలువలు, నీతి కథలు చెబుతూ విద్యార్థులలో నైతికతను పెంపొందించే కృషి చేస్తాడు. మరి విద్యార్థి ఎంత నేర్చుకున్నాడు అని తెలియజేసే విధానం కేవలం పరీక్షలు మాత్రమే. విద్యార్థులు పరీక్షలలో ప్రశ్నలకు సమాధానాలు రాస్తారు. కానీ తమ మనోగతం రాయలేరు. అవి రాసే అవకాశం కూడా లేదు. ప్రస్తుత బిజీ షెడ్యూల్ లో ఉపాధ్యాయుడికి తీరికలేని పనులలో కాల నిర్ణయ పట్టిక ప్రకారం పాఠాలు చెబితే చాలు అనుకుంటూ, విద్యార్థులతో మాట్లాడి వారి మనోగతం, వారి అభిప్రాయాలు, వారు ఏమి, ఎంత నేర్చుకున్నది, ఇంకా విద్యార్థికి ఏమి కావాలి, అని తెలుసుకోలేనంత సమయం కూడా చిక్కటం లేదు. నేటి విద్యా వ్యవస్థలో వస్తున్న కొన్ని మార్పులు ఉపాధ్యాయుడికి ఉపయోగపడేవిగా, విద్యార్థికి సహాయపడేదిగా ఉండేవి ఏమిటని ఆలోచిస్తే, ఈ ఇద్దరు తమ శక్తిని వ్యక్తపరిచే అవకాశం కావాలి అని అనిపిస్తుంది. శిక్షణ పద్ధతిలో కొత్త విషయాలను ఉపాధ్యాయుడు, విద్యార్థి నేర్చుకునే వెసులుబాటు అవకాశం ఉంటుంది. నేర్చుకున్న విషయాలను ఉపయోగించి వాటిని క్రొత్త కోణంలో ఆవిష్కరించే ప్రయత్నం చేస్తే ఉపాధ్యాయుడు విద్యార్థి నేటి వ్యవస్థలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం కనుగొనగలరు. ఆ దిశగా మొదటగా ఉపాధ్యాయుడే అడుగు వెయ్యాలి. అదే చిట్టి పరిశోధనలు చేయడం, కార్యశాలలు నిర్వహించడం. ఉపాధ్యాయులు తమ తరగతి, పాఠశాల స్థాయిలో నిర్వహించగలగాలి. విద్యార్థుల అభ్యసనములో సమస్యలు, జ్ఞాపకశక్తిలో సమస్యలు, ఎన్ని నీతి కథలు చెబుతున్నా విద్యార్థులకు అలవడని క్రమశిక్షణ, సహకరించలేని ఇంటి వాతావరణం, దానికి పరిష్కారాలు, పాఠ్యాంశ బోధనలో ఉన్మిఖీకరణం ఎంతవరకు పనికి వస్తుంది, విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన పెంపొందించే మార్గాలు, మొదలగు అనేక అంశాల పైన పిల్లలతోనే కార్యశాల నిర్వహించి, ఫైండింగ్స్ రాబట్టి, వాటి ప్రకారం బోధనాభ్యాసన పద్ధతులను సవరించుకోగలిగితే విద్యార్థుల పరిపూర్ణ మూర్తిమత్వం కలిగే వారిగా ఉపాధ్యాయులు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

ఈ వర్క్ షాప్ లేక కార్యశాల ఎలా నిర్వహించాలి, వాటిలో పద్ధతులు ఎలా ఉపయోగించాలి, కార్యశాల యొక్క లక్ష్యాలను ఎలా నిర్ణయించుకోవాలి, ఎలాంటి శాంపిల్ ను, ఎంత మందిని తీసుకోవాలి, అన్నవి ముందుగానే నిర్ణయించుకోవాలి. తమ పరిశీలనను డాక్యుమెంట్ చేయగలగాలి, వీటిని ఆ ఉపాధ్యాయుడు అమలు పరచడం మరియు ఇతరులు వినియోగం కొరకు వీటిని పబ్లిష్ చేయడం ముఖ్యం. ఈ చిట్టి పరిశోధనలు, కార్యశాలలు నిర్వహించడానికి జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం కానీ, కార్యశాల నిర్వహణా అంశాన్ని ఎంపిక చేసుకోవడంలో కానీ, పరిశీలనలు డాక్యుమెంట్ చేసి పబ్లిష్ చేయడంలో గాని, ప్రభుత్వ డైట్ ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందించడానికి సిద్ధంగా ఉంది. రాబోయే విద్యా సంవత్సరం 2023-24 లో పాఠశాలల వార్షిక ప్రణాళికలో వీటికి కూడా స్థానం కల్పించండి. ఇప్పటినుంచే ఉపాధ్యాయులు తమ తరగతి విద్యార్థులచే నిర్వహించవలసిన కార్యశాలలకు, చిట్టి పరిశోధనలకు తగు సమస్యలు ఎన్నుకొని వాటికి తగు పరికల్పనలతో సిద్ధంగా ఉండడం మంచిది. చిట్టి పరిశోధన లేక చిన్న తరహా పరిశోధనలకు ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. అదే కార్యశాల అయితే ఒకటి రెండు రోజులలోనే నిర్వహించి, అది జరుగుతున్నప్పుడే, ఉపాధ్యాయుని పరిశీలనలోనే ఫలితాలను గుర్తించి డాక్యుమెంట్ చేయవచ్చు. విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో ఈ కార్యక్రమాల పైన అవగాహన కలిగిన ఉపాధ్యాయులు కూడా మనకు సహాయపడగలరు.

విద్యా శాఖ, జిల్లా విద్య శిక్షణ సంస్థలను బలోపేతం చేయడంలో భాగంగా District Empowerment Programme (DEP) అమలు చేయబోతుంది. దీక్ష ప్లాట్ఫారంలో కొత్త కోర్సులు చేర్చడం, మైక్రో ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టుల తయారీ, కంటెంట్ రివ్యుయర్, కోర్సు మెంటార్, ప్రోగ్రామ్ మేనేజర్, ప్రోగ్రామ్ డిజైనర్, రిపోర్ట్ వ్యూయర్ మొదలగు అధికృత అధికారాలు డైట్ లకు ఇవ్వబోతున్నారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులు తరగతి గది స్థాయిలో తమ చిట్టి పరిశోధనలు, చిన్న స్థాయి కార్యశాలలు ఫలితాలను మైక్రో ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టులుగా దీక్షలో అప్లోడ్చేయాలి. వీటికి సంబంధించిన అవగాహన కొరకు ఉపాధ్యాయులకు తగు ఓరియంటేషన్ ఇవ్వబడుతుంది.



..... రవి గొట్టేటి.

# SELF EVALUATION AND LEARNING FOR FUTURE PROGRAMME

### Aim of the project

To encourage the students towards self-learning and self-assessment

To clarify critical topic doubts to the students.

Instant doubt clarification to the student

To give the advantage of assessment as learning.

Continuous evaluation of the student.

Readiness for SSC Exams.




### Description of the project

This is a simple online tool for the students, which they can use at any time anywhere, it asks a conceptual understanding question in MCQ format of every chapter, we have prepared a Google form based online assessments for self-learning and assessment for the students.

In that Google form 10 questions are given in the form of MCQ in such a way that if students choose right answer, then it will go to the next question, if the student choose wrong answer, then it will take to the explanation video which



is prepared by concerned subject teacher, after complete watching the video student will be directed to the same question for choosing right answer, in this way student can learn critical concepts.



SELF EVALUATION & LEARNING FOR FUTURE

Subject : Mathematics

| | Lesson | English Medium - Parts | | | |
|---|---|---|---|---|---|
| 1 | Real numbers | I | II | III | IV |
| 2 | Sets | I | II | III | IV |
| 3 | Polynomials | I | II | III | IV |
| 4 | Pair of linear equations in two variables | I | II | III | IV |
| 5 | Quadratic equations | I | II | III | IV |
| 6 | Progressions | I | II | III | IV |
| 7 | Coordinate geometry | I | II | III | IV |
| 8 | Similar triangles | I | II | III | IV |
| 9 | Tangents and secants to a circle | I | II | III | IV |
| 10 | Mensuration | I | II | III | IV |
| 11 | Trigonometry | I | II | III | IV |
| 12 | | I | II | III | IV |
| 13 | Probability | I | II | III | IV |
| 14 | Statistics | I | II | III | IV |

### Advantage of the tool

The student can view the video repeatedly if he is having trouble understanding the subject. He can study topics at anytime, anyplace. It encourages self-evaluation and self-learning. Students cannot deviate from the content video since the videos are embedded in the Google form.


### Dash board

In order to allow for monitoring at the school, Mandal, and district levels, we built a dashboard that shows information about the school and how many participated and completed. By clicking on the school, the names of the students who completed are displayed.



### Mechanism

15 expert teachers are selected from each subject across Anakapalli district for the preparation of multiple-choice questions and videos. A clickable PDF is prepared to operate the tool.




This project is prepared by Pokuri Srinivasa Rao and Nandi Someswara Rao of Z.P.H. School, Nanginarapadu, Sabbavaram Mandal.

# My School Library

....T. ANIL BABU JOSHI, Drawing Teacher, GQMGHS.



**I** got transferred to **Govt**. **Queen Mary's Girls' High School** in 2013. Back then there was no staff room for male teachers. We were accommodated at the entrance of Old Library room situated in a building which is over 100 years old. We could not even enter the library as it was filled with broken furniture and dusty books. It was also unsafe as the building was in dilapidated condition.



The library was in a complete state of neglect but I saw that it held a treasure trove of books, including books from Oxford University Press. I volunteered to take charge of the library in addition to my duties as a drawing teacher. I cleared out the furniture and started sorting out bookshelves one by one. It was a difficult task. I carefully cleaned dust from each book, page by page. The library contained a few very old books which had to be handled very delicately. I rearranged the room and sorted out the books by genre. I began to issue books to the students. Students have very less free time in school, they like to take books home to read in their leisure time.

Students in our school come from poor economic backgrounds and cannot afford to buy books by themselves. So, it is important that schools fill in that gap. I wanted to inculcate the habit of reading among



students. It improves their reading abilities, comprehension, creativity, and concentration. It opens a whole new world of ideas. Our library has encyclopaedias, story books, reference books on various subjects, books for language development, and general knowledge. I used to let children take storybooks home to read. I used to ask them to present a short summary of the book in their own words, or their thoughts in the book in the classroom. Students participated very enthusiastically.



Since 2014 I started conducting an annual book exhibition in school every year, with support from school staff and students. The Deputy Chairman of Visakhapatnam Port Trust and Deputy District Education Officer have been among our distinguished guests at the event. The main goal was to increase awareness and promote reading habit among our school students. We also collected story and personality development books from our school teachers. We constructed a new Library room in 2018. I shifted all the books to the new room. It is big, and well-ventilated. It is very important that students feel welcome in the library room. They must find it accessible, inclusive and a happy space. So I decorated it with lots of posters, art work. There are benches and desks in the room. Students are free to choose any book they want to read. Sometimes they come to library in their free period and read books. They utilise the library resources for various GK, Essay writing, public speech competitions. I am also strict about maintaining a record of books issued and received back in the library. To encourage students, I often take time to make a conversation and ask what they liked the most about the book.



Recently the government started **'We Love Reading'** programme to inculcate reading habit among school students. It is a very good initiative. Students are very enthusiastic about reading new books. Teachers teaching other subjects must also encourage students to read literature in different languages apart from textbooks.



However, there are some issues in managing a library for a big school. Students often misplace the books, or books are not returned when students take TC or dropout suddenly. In rainy season the books issued to children get wet. The books might get damaged due to repeated usage and the responsibility is fixed on the librarian. A library policy must account for missing, lost or damaged books in genuine cases. Otherwise, librarians will not have the freedom to issue books to students' home.

In future, I would like to expand the library resources. Now that the school has class 3, 4, 5 students also, we need books which can be easily read and understood by them. We need more picture books in Telugu, English and Hindi for students of all ages. We must do everything possible to show students that reading can be a very enjoyable pursuit.




సాంకేతికత అభివృద్ధి చెందిన పిల్లలు సెల్ ఫోన్ లకే పరిమితమైన నేటి కాలంలో పుస్తకాలపై ప్రేమను పెంచితే వాటిని నేస్తాలుగా చేసుకొని ప్రయోజకులు అయ్యేందుకు అవకాశం ఉంటుందనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఊపయోగకరంగా ఉంది. విద్యార్థులు గ్రంథాలయ పిరియడ్ లోనే కాకుండా ఖాళి సమయాలలో కూడా గ్రంథాలయానికి విచ్చేసి వివిధ పుస్తకాలు చదువుతున్నారు. మూడు



వేలకు పైగా పుస్తకాలను పూర్వ విద్యార్థుల సహకారంతో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు సేకరించి గ్రంథాలయాన్ని ఆకర్షనియంగా తీర్చిదిద్దారు. వి లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులు, ఉత్సాహవంతులైన వాలంటీర్లు, విశ్రాంత ఉద్యోగులు ఈ గ్రంథాలయ సేవలను వినియోగించు కుంటున్నారని ప్రధానోపాధ్యాయరాలు శ్రీమతి లలితా రాణి అన్నారు. ఈ పాఠశాల గ్రంథాలయంను జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర స్థాయి అధికార్లు పలుసార్లు సందర్శించడం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి. లింగేశ్వర రెడ్డి, డైట్ అధ్యాపకులు యం. మహాలక్ష్మి, సమగ్ర శిక్ష రాష్ట్ర అధికారులు సుజని, అభిజిత్ లు సందర్శించారు. ప్రస్తుత వేసవి శెలవు లలో విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించడానికి పలు కార్యక్రమాలు రూపొందించారని ఉపాధ్యాయులు తెలిపారు.




# తెలుగు సాహితీవేత్తలు - ఆసక్తికర విషయాలు

ప్రతీ జీవితమూ తెరిచిన పుస్తకమే. అన్వేషించాలే గానీ, మనకు తెలియని ఎన్నో విషయాలు ప్రతీ జీవితంలోనూ ఉంటాయి. అందుకు సాహితీవేత్తల జీవితాలు కూడా అతీతం కాదు. వారి జీవితాలకు సంబంధించి సేకరించిన ఆసక్తికరమైన వివరాలు మీకోసం...

1. తిలక్ కథల్లో మనకు సాధారణంగా కనిపించే పాత్రలు బిచ్చగాళ్ళు, అనాథలు, అశాంతులు, దగాపడ్డ తమ్ముళ్ళు, పడుపుగత్తెలు మరియు చీకటి బజారును పాలించే చక్రవర్తులు. ఈ సమాజంలో మన కళ్ళ ఎదుట ప్రతి నిత్యం జరిగిపోతున్న జీవిత నాటకాన్ని ప్రతిబింబించడానికి ప్రయత్నించేది ఆయన కథా సాహిత్యం.

2. దిగంబర కవుల్లో ఒకరైన నగ్నముని గారు పలు సినిమాలకు రచయితగా కూడా పనిచేశారు. మరో చరిత్ర, ఎమ్మెల్యే ఏడుకొండలు, ఉదయం సినిమాలకు ఆయన స్క్రీన్ ప్లే సమకూర్చారు.

3. తెనుగు లెంక శ్రీ తుమ్మల సీతా రామమూర్తి గారిని "మహాత్ముని ఆస్థాన కవి" అని కట్టమంచి రామలింగారెడ్డి గారు ఆప్యాయంగా సంబోధించేవారు. తుమ్మల వారు రాసిన "మహాత్మ కథ"కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన సంగతి తెలిసిందే.

4. విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన "కిన్నెరసాని పాటలు" గేయసంపుటిలోని ప్రతీ పేజీకి, మరో ప్రముఖ రచయిత అడవి బాపిరాజు గారు బొమ్మలు వేశారట.

5. విశ్వంభర లాంటి గొప్ప కావ్యాన్ని రాసిన తెలుగు రచయిత సినారె గారు, ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నారట. మాధ్యమిక విద్య, ఇంటర్మీడియట్, బిఏ మొదలైనవి ఉర్దూలోనే చదువుకున్నారు. అలాగే ఉర్దూలో కవితలు కూడా రాశారు. అయితే పీజీ మాత్రం తెలుగు సాహిత్యంలో చేశారు.

6. దాశరథి రంగాచార్య వేదాలను తెలుగులోకి సంపూర్ణంగా అనువాదం చేసిన తొలి వ్యక్తిగా పేరుపొందారు. స్వయంగా మార్క్సిజాన్ని నమ్మే రంగాచార్య, వేదాల బోధనలు సమసమాజానికి దారులని నమ్మారు. మార్క్సునూ మహర్షిగా గౌరవించారు. ఆ నేపథ్యంలో తెలుగు వారికి వేదాల సారం అందాలన్న ఆశయంతో వేదాలను తెలుగులోకి అనువదించారు. తొలిప్రతిని ఒక గిరిజనుడు, ఒక దళితుడు, ఒక స్త్రీ చేతుల మీదుగా విడుదల చేయించారు.

7. భండారు అచ్చమాంబ గారు తెలుగు సాహిత్య చరిత్రలో ప్రథమ స్త్రీవాద చరిత్రకారిణిగా వినుతికెక్కారు. ఆమె సోదరుడు కొమర్రాజు లక్ష్మణరావు ఎన్నో పుస్తకాలను సేకరించి తోడ్పడగా అచ్చమాంబ అబలా సచ్చరిత్రమాల అనే గ్రంథాన్ని రచించింది. ఇందులో సుమారు 1000 సంవత్సరాల కాలంలో ప్రసిద్ధికెక్కిన భారత స్త్రీల కథలున్నాయి.

8. భావకవిగా పేరొందిన దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికి, నోబెల్ సాహితీ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ టాగూర్ గారికి మధ్య 1929 ప్రాంతంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవట. అప్పటి సాహిత్య, సామాజిక పరిస్థితుల మీద వారు ఉత్తరాలలో చర్చించేవారట.

9. "పానశాల" వంటి గొప్ప కావ్యాన్ని తెలుగు సాహిత్యానికి అందించిన దువ్వూరి రామిరెడ్డి గారు "చిత్రనళీయం" సినిమాకు రచనతోపాటు దర్శకత్వం కూడా చేపట్టి సినీదర్శకుడైన మొదటి తెలుగుకవి అనే ఘనతను సాధించారు.

10. జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు రచించిన "తెలుగు బాల" శతకం ఆ రోజుల్లోనే 1,25,000 ప్రతులు అమ్మబడిందట. తెలుగు పుస్తకాల అమ్మకాలలో అది ఆ రోజులలో అతి గొప్ప రికార్డు.

11. శారదగా సుపరిచితులైన రచయిత ఎస్. నటరాజన్ తన జీవిత కాలంలో దుర్భర పేదరికం అనుభవించారు. బతుకుదెరువు కోసం గారెల వ్యాపారం మొదలు పెట్టి, ఆ వచ్చిన డబ్బుతో "మంచి చెడు" నవల రాసారు.

12. నండూరి సుబ్బారావు గారు రాసిన ఎంకి పాటలకు ఎంతమంది అభిమానులు ఉన్నారో, అదే స్థాయిలో విమర్శకులు కూడా ఉండే వారట. పొక్కులూరి లక్ష్మీ నారాయణ అనే సాహితీ విశ్లేషకుడు నండూరి పై తీవ్రంగా విరుచుకుపడేవారు. ఎంకి -

నాయుడు బావలను సంకర దంపతులుగా ఆయన అభివర్ణించారు.

13. మహాకవి శ్రీశ్రీ చలనచిత్ర పరిశ్రమలో గేయ, మాటల రచయితగానే కాదు, నిర్మాతగా కూడా సుపరిచితులు. 1959 లో ఆయన చెవిలో రహస్యం అనే సినిమాను నిర్మించి తీవ్రంగా నష్టపోయారు.

14. విశ్వనాథ సత్యనారాయణ, తన వేయి పడగలు నవలలో కిరీటీ పాత్రను, మరో ప్రముఖ కవి నాయని సుబ్బారావును దృష్టిలో పెట్టుకుని చిత్రించారు.

15. ప్రముఖ తెలుగు రచయిత కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు మరాఠీలో కూడా చేయి తిరిగిన రచయిత. ఆయన సమాచార్, వివిధ విజ్ఞాన్ విస్తార్ అనే మరాఠీ పత్రికలకు సంపాదకత్వం కూడా వహించారు.

16. ప్రముఖ తెలుగు రచయిత నార్ల వెంకటేశ్వరరావు గొప్ప వస్తు సేకరణ కర్త కూడా. వివిధ దేశాలకు చెందిన కొన్ని వందల బౌద్ధ శిల్పాలను ఆయన సేకరించారు. వాటిని తమ మ్యూజియం కోసం బిర్లా వారు అడిగినా సరే ఇవ్వలేదు.

17. ప్రముఖ యాత్రా రచయిత ఏనుగుల వీరాస్వామయ్య బాల్యం నుండే అనువాద కళలో దిట్ట. 13 ఏళ్లకే మద్రాస్ కలెక్టర్ ఆఫీసులో దుబాసీగా చేరాడు. అతని ప్రతిభను గుర్తించి మద్రాసు సుప్రీం కోర్టువారు అతనికి 15 ఏళ్ళు నిండే నాటికి "హెడ్ ఇంటర్ప్రిటర్" ఉద్యోగాన్ని ఇచ్చారు.

18. కాళీపట్నం రామారావు గారు *రాగమయి* అనే ఓ నవలను 1950 లో రాసారు. మద్రాసు వీధుల్లో తాను ఆకలితో అలమటిస్తున్న రోజుల్లో తనకు భోజనం పెట్టిన ఓ పేరు తెలియని వ్యక్తికి ఆయన ఆ నవలను అంకితమిచ్చారు.

19. ఒకసారి విశ్వనాథ సత్యనారాయణ గారు మునిమాణిక్యము నరసింహారావు గారిని ముట్నూరి కృష్ణారావు దగ్గరకు తీసుకువెళ్లి పరిచయం చేస్తుంటే, ఆయన వెంటనే "కాంతం భర్త కదూ" అన్నాడట. ఈ ఉదాహరణ చాలు తెలుగునాట కాంతం పాత్ర ఎంత ప్రసిద్ధి చెందిందో తెలియజేస్తుంది.

20. తిరుపతి వెంకట కవులు అవధానములో చేయని ప్రయోగాలు లేవు. ఓసారి వారిద్దరు ఏకాంతముగా ఒక కొబ్బరితోటలో కూర్చొని, నూరు కొబ్బరిచెట్లను పృచ్ఛకులగా భావించుకొని అవధానం చేశారట.

21. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ కుమారుడైన పావని శాస్త్రి తండ్రి అంత గొప్ప కవి, రచయిత కాకపోయినా స్వంతంగా కొన్ని కథలు వ్రాశాడు. తన తండ్రి వ్రాసిన చెలియలకట్ట అన్న నవలకు రేడియో అనుసరణ కూడా చేశాడు. "పెళ్ళాం పిచ్చోడు" అనే సినిమాకు కథను కూడా రాసాడు.

22. ప్రముఖ తెలుగు రచయిత్రి పోపూరి లలితా కుమారి ఓల్గా అనే కలం పేరుతో అనేక రచనలు చేశారు. అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఓల్గా వ్రాసిన 12 రచనలను, ఆమె కథల ఆంగ్లానువాదములను తమ సంగ్రహములో చేర్చడం విశేషం.

23. నార్ల వెంకటేశ్వరరావు గారు రాసిన ప్రసిద్ధ నాటకం సీత జోస్యం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును గెలుచుకుంది. ఈ నాటకంలో అడవుల్లో భుక్తి కోసం పోరాడుతున్న రాక్షసుల పక్షాన నిలిచి, వారి పట్ల జాలి పడే పాత్రగా సీతను రచయిత తీర్చిదిద్దడం గమనార్హం.

24. డార్విన్ సిద్ధాంతాన్ని ప్రేరణగా తీసుకొని, తెలుగు రచయిత నండూరి రామమోహనరావు గారు రాసిన గ్రంథం పేరు నరావతారం. ప్రాచీన, ఆధునిక మానవుని పరిణామ క్రమాన్ని గురించి ఈ పుస్తకంలో సవివరంగా విశదీకరిస్తారు రచయిత.

25. ప్రముఖ తెలుగు రచయిత దేవులపల్లి కృష్ణశాస్త్రి 1930 ల్లో ఓ మ్యారేజ్ బ్యూరోను కూడా నడిపేవారు. పేదరికం వల్ల వేశ్య వృత్తి మార్గాన్ని ఎంచుకొనే ఆడపిల్లలను కాపాడి, ఆయన ఆ బ్యూరో ద్వారా వివాహాలు చేయించేవారు.

26. అబ్బూరి ఛాయదేవి గారు రాసిన "బోన్సాయ్ బతుకు" కథ విద్యా వ్యవస్థకు సంబంధించి ఎన్నో చర్చలను లేవదీసింది. ఆడపిల్లల పెంపకంలోను, మగపిల్లల పెంపకంలోను వివక్ష చూపిస్తూ ఆడవాళ్ళ బ్రతుకుల్ని బోన్ సాయ్ చెట్టులా ఎదగనివ్వటం లేదని చెప్పే కథ బోన్ సాయ్ బ్రతుకు. ఈ కథని 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో చేర్చింది.

27. కట్టమంచి రామలింగారెడ్డికి విశేషమైన పేరు, ప్రఖ్యాతులు తీసుకొచ్చిన రచన "ముసలమ్మ మరణం". ఆయన ఈ రచనను చేయడానికి ప్రేరణ చార్లెస్ పి. బ్రౌన్ రచించిన The History of Anantapuram. 19 ఏళ్ల వయసులోనే రామలింగారెడ్డి ఈ కావ్యాన్ని రాశాడు. ఓ గ్రామ యువతి త్యాగమయ దీనగాథ ఈ ముసలమ్మ మరణం.

28. బ్రిటిష్ ప్రభుత్వము వారు కేవలం సంస్కృత పండితులకే ఇచ్చేటువంటి మహామహోపాధ్యాయ బిరుదును అందుకున్న ప్రప్రథమ ఆంధ్ర పండితుడు శ్రీ కొక్కొండ వెంకటరత్నం. ఈయన రచించిన మహాశ్వేత (1867) అనే రచనను తెలుగులో తొలి నవలగా కొంతమంది సాహితీ పరిశోధకులు భావిస్తూ ఉంటారు.

29. కంప్యూటర్లతో హైటెక్ అవధానం నిర్వహించిన తొలి తెలుగు పండితుడు ఎవరో తెలుసా? ఆయనే గరికపాటి నరసింహారావు. 2008 లో ఆయన ఈ ప్రక్రియకు నాంది పలికారు.

**30.** గురజాడ వారు కన్యాశుల్కాన్ని రాసినప్పుడు తొలి కాపీ ఆయనకే నచ్చలేదట. 1909 లో ఆరోగ్యం కుదుటపడడానికి నీలగిరి కొండలకు వెళ్లినప్పుడు ఆ ప్రకృతి నీడలో సేదతీరుతూ నాటకాన్ని ఆయన తిరగరాశారట.

**31.** కందుకూరి వారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడడానికి స్ఫూర్తినిచ్చిన రచయిత బెంగాలీ కవి కేశుబ్ చంద్రసేన్. ఆయన రచనలు చదివాకే, కందుకూరి వారికి దెయ్యాలున్నాయో లేవో తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిందట. అందుకే స్నేహితులతో కలిసి శ్మశానాలకు పోయి నిద్రపోయేవారట. తర్వాత ఈ దెయ్యాలూ, భూతాలు అన్నీ భ్రమలే అని నిర్ధారణకు వచ్చారట.

**32.** మన తెలుగు కవి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారు 'నందికేశ్వరుడు' అనే ప్రాచీన కవి రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "The Mirror of Gesture," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ - హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురణకు నోచుకోవడం ఆశ్చర్యమే.

**33.** బాల వ్యాకరణ కర్త పరవస్తు చిన్నయసూరి గారి తండ్రి వెంకటరంగా రామానుజాచార్యులు గారు రామానుజ మఠంలో మఠాధికారి. ఈయన ఎన్ని సంవత్సరాలు జీవించాడో మీకు తెలుసా ? అక్షరాలా 110 ఏళ్లు. చనిపోయిన ఆఖరి రోజు వరకూ ఆయన ద్రవిడ వేదాన్ని పఠిస్తూనే ఉన్నారట.

**34.** తెలుగు భాషకు ఎంతో సేవ చేసిన సి.పి. బ్రౌన్ భారతదేశం విడిచి వెళ్లిపోయాక, లండన్ విశ్వవిద్యాలయంలో ఏ ఉద్యోగాన్ని స్వీకరించారో తెలుసా? ఆయనను ఆ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసరుగా నియమించిందట.

**35.** తెలుగు సాహితీవేత్త, ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు కవిగా, రచయితగానే కాకుండా వ్యాపారవేత్తగా కూడా సుపరిచితులు. ఆయనే తలనొప్పి, పడిశం, జలుబు మొదలైన రుగ్మతల నివారణకు వాడే అమృతాంజనం అనే ఉత్పత్తిని జనాలకు పరిచయం చేశారు.

**36.** మహబూబ్ నగర్ జిల్లాలోని సంస్థానాలలో ఒకటైన ఆత్మకూరు సంస్థానాన్ని ఓ రోజు తిరుపతి కవులు సందర్శించారట. ఇక్కడి ప్రభువులను కలుసుకోవాలనే వారి కోరికకు ధర్మాధికారిగా పనిచేసే ఒక పండిత కవి అడ్డుతగిలాడట. వారికి వీరికి వాదన జరిగింది. పండితకవి ప్రభువులకు చాడీలు చెప్పి, వీరికి ప్రభువుల సత్కారాన్ని దూరం చేశాడు. దీనితో ఆగ్రహించిన జంటకవులు ఆ అధికారిని అధిక + అరి అని చమత్కరిస్తూ, అన్యోపదేశంగా నిందిస్తూ 27 పద్యాలతో కూడిన లఘుకృతిని రచించారు. దీనికి శనిగ్రహం అని పేరు పెట్టారు.

**37.** కథకుడిగా కెరీర్ ప్రారంభించిన తొలిరోజులలో రావిశాస్త్రి ఏవేవో మారుపేర్లతో రచనలు చేసేవారు. అందులో జాస్మిన్ అనే కలం పేరు ఒకటి. నలభై ఏళ్ళకు పూర్వం భారతిలో "మెరుపు మెరిసింది" కథానిక వ్రాసినప్పుడు ఎవరీ జాస్మిన్ పేరు వెనుక దాగిన మహిళా రచయిత అని పాఠకులు ఆరా తీశారట. కొందరు ప్రేమలేఖలు కూడా రాశారట.

**38.** దిగంబర కవులలో ఒకరైన భైరవయ్య అసలు పేరు మన్ మోహన్ దేశాయ్. నవత త్రైమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా కూడా పనిచేశాడు. కానీ ఒకప్పుడు విప్లవ పంథాలో జీవించిన ఆయన తర్వాత సన్యాసం పుచ్చుకున్నారు. వింధ్యవాసి పొలిమేరల్లో నాలుగెకరాలు కొనుగోలు చేసి ఆశ్రమం నిర్మించారు.



**39.** ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పది సంవత్సరాల పాటు ఆంధ్రా బ్యాంకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ విభాగానికి అధిపతిగా పనిచేశాడు. పూర్తిస్థాయి రచయితగా మారడం కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు.

**40.** ఒకప్పుడు డిటెక్టివ్ నవలా రచయితగా పేరుగాంచిన కొవ్వలి లక్ష్మీ నరసింహారావు గారికి యువతలో మంచి క్రేజ్ ఉండేది. ఓ సారి గుడిపాటి వెంకట చలం గారు తన ఇంటికి వెళ్తుంటే ఒక కుర్రాడు అతన్నే అనుసరిస్తూ రాసాగాడట. చలం ఇంటికి రాగానే ఆ కుర్రాడు "నేను మీ అభిమానినండీ, మీ నవల ఒకటి ఇవ్వండి" అన్నాడట. చలం ఆనందంతో ఓ నవల ఇచ్చారట. వెంటనే ఆ కుర్రాడు 'మీరు చలమా? కొవ్వలేమో అనుకొన్నాను' అని ఆ నవల తిరిగి ఇచ్చేశాడట. ఈ ఘటనను గురించి చలం స్వయంగా చెప్పి కొవ్వలికి ఆనాటి పాఠకుల్లో ఎంత 'క్రేజ్' వుందో తెలిపారు.

...... సూర్య ప్రకాష్ సుసర్ల,
జి.ప.ఉ.పాఠశాల, కే.పి. పురం, ఎలమంచిలి.

# రెండవ సెమిస్టరు చాత్రోపాధ్యాయులకు డెమో టీచింగ్ ప్రాక్టీసు.





ఏప్రిల్ 15, 16, 17 తేదిలలో రెండవ సెమిస్టరు చాత్రోపాధ్యాయులకు టీచింగ్ ప్రాక్టీసు కొరకు ప్రాధమిక తరగతులకు మాదిరి పాఠ్య బోధన ను అధ్యాపకులు నిర్వహించారు. డైట్ అనిబంధ ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు చాత్రోపాద్యాయుల సమక్షంలో ఇంగ్లిష్, పరిసరాల విజ్ఞానంలలో జిజిఎస్ నాగేశ్వర రావు, షేక్ అల్లా ఉద్దిన్, సోమయాజులు, జె. మాధవి లు తగు లెస్సన్ ప్లాన్స్, బోధనోపకరణాలు వినియోగిస్తూ బోధించారు. బోధనలోని వివిధ సోపానాలను చాత్రోపాధ్యాయులకు వివరించారు.








Once upon a time, a farmer's beloved donkey took a mighty fall into a deep, dark well. The poor creature cried out in agony for hours, as the farmer frantically searched for a way to rescue him.

After exhausting every possible solution, the farmer sadly concluded that the donkey was too old and the well too dry to warrant a rescue. Instead, he decided to bury the donkey alive, hoping to finally cover the well and move on with his life.

Word of the farmer's cruel decision spread like wildfire, and soon his entire village came to witness the shocking scene. Armed with shovels, they began to throw piles of dirt into the well, burying the donkey deeper and deeper.

But the donkey refused to give up. With every shovelful of dirt that rained down on him, he shook it off and stepped on top of it. Astonishingly, the donkey used the very earth that was meant to bury him to slowly climb his way out of the well, one step at a time.

As the crowd watched in amazement, the donkey finally emerged from the well, alive and well. And with his triumphant exit, he left behind a powerful lesson for all who witnessed his incredible feat.

For in life, we too will face times when we find ourselves trapped in a deep, dark hole. We may feel buried alive by the weight of our problems, struggling to find a way out. But if we can learn to shake off the dirt and use it as a stepping stone to climb higher, we too can emerge from the darkness, victorious.

So let us remember the wise words of the unknown author: Free your heart from hate, free your mind of distractions, simplify your life, give more and expect less, love more, and shake off the dirt. For in this life, we are not meant to be the problem, but the solution.





## *English Fest 2023- D.I.E.T., Bheemunipatnam, Visakhapatnam District*

English Fest is conducted in D./I.E.T., Bheemunipatnam to mark the birth as well as death anniversary of the legendary English Play Writer, Poet William Shakespeare. This year the fest is conducted on 2 days. The first day is allotted for English Teaching Learning material(TLM).



The second day is dedicated for stage performances. The D.El.Ed trainees are made into groups of 3 student teachers. Each group is allotted a topic or area in Vocabulary and one mor in Grammar or Language Elements. The student teachers have prepared the TLM and exhibited on 20.04.23. They have prepared picture charts, alphabet charts, word cards, alphabet cards, puppets, finger puppets, glove puppets, cardboard diagrams, working models along with language games and puzzles, riddles etc. The exhibits are exhibited from the morning to the evening. All the DIET faculty has provided their valuable guidance in preparing the material. Altogether there are 46 teams have participated in the TLM exhibition.

The Stage performance as a part of English Fest 2023 is organized on the 25th of April. Student teachers are again made into groups and given choice to select an item of their preference. The items include Action Songs, Skit, Mime, Story Presentation, Paper Presentation, Sharing a Joke, Sharing any experience etc. The day has started by lighting of the lamp to the portrait of William garlanding. The In Charge Principal Sri. L. Sudhakar has lit the lamp.



The Principal Sri U. Manikyam Naidu has given his message virtually as he is busy with the examination work. Students have performed for the action songs for more than 10 action songs. 2 skits are presented. The mime presented by the boys made the programme a live start. The story telling presentations are very impressive. The students have performed with a team spirit. The DIET faculty has extended their support in making the programme a grand success.









A man was asked to paint a boat. He brought with him paint and brushes and began to paint the boat a bright red, as the owner asked him.

While painting, he noticed that there was a small hole in the hull, and quietly repaired it.

When finished painting, he received his money and left.

The next day, the owner of the boat came to the painter and presented him with a nice cheque, much higher than the payment for painting.

The painter was surprised and said "You've already paid me for painting the boat Sir!"

"But this is not for the paint job. It's for having repaired the hole in the boat."

"Ah! But it was such a small service... certainly it's not worth paying me such a high amount for something so insignificant."

"My dear friend, you do not understand. Let me tell you what happened.

When I asked you to paint the boat, I forgot to mention about the hole.

When the boat dried, my kids took the boat and went on a fishing trip.

They did not know that there was a hole. I was not at home at that time.

When I returned and noticed they had taken the boat, I was desperate because I remembered that the boat had a hole.

Imagine my relief and joy when I saw them returning from fishing.

Then, I examined the boat and found that you had repaired the hole! You see, now, what you did? You saved the life of my children! I do not have enough money to pay your 'small' good deed."

So, no matter who, when or how. Just continue to help, sustain, wipe tears, listen attentively and carefully repair all the 'leaks' you find, because you never know when one is in need of us or when God holds a pleasant surprise for us to be helpful and important to someone.

*.....Credits: Denbabrata*

## రచనలకు ఆహ్వానం

**మండల విద్యా శాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు తమ అనుభవాలను రచనలుగా మలచి 'డైట్ సమాచార స్రవంతి' కి పంపించవలసినదిగా కోరుచున్నాము. టీచర్ల వినూత్న బోధన, నూతన ఒరవడి, మీ నూతన ఆవిష్కరణలు ఉపాధ్యాయ లోకానికి అవసరం. తప్పనిసరిగా మాకు పంపించండి. విద్యార్ధుల రచనలు, చిత్రలేఖనం, వారి ప్రతిస్పందనలు అన్నీ ప్రచురనర్వ్తగలవే! మలి పత్రికలో మీ రచనలు తప్పక ప్రచురించగలం. మీ అభిప్రాయాలు, రచనలు పంపించవలసిన ఈ-మెయిల్**

**dietvspquality@gmail.com WhatsApp No. 9573593065**

**......రవి గొట్టేటి, ఎడిటర్.**

# Intelligence

**A**ccording to Psychologists, there are four types of Intelligence:

1) Intelligence Quotient (IQ)
2) Emotional Quotient (EQ)
3) Social Quotient (SQ)
4) Adversity Quotient (AQ)

1. Intelligence Quotient (IQ): this is the measure of your level of comprehension. You need IQ to solve maths, memorize things, and recall lessons.

2. Emotional Quotient (EQ): this is the measure of your ability to maintain peace with others, keep to time, be responsible, be honest, respect boundaries, be humble, genuine and considerate.

3. Social Quotient (SQ): this is the measure of your ability to build a network of friends and maintain it over a long period of time.

People that have higher EQ and SQ tend to go further in life than those with a high IQ but low EQ and SQ. Most schools capitalize on improving IQ levels while EQ and SQ are played down.

A man of high IQ can end up being employed by a man of high EQ and SQ even though he has an average IQ.

Your EQ represents your Character, while your SQ represents your Charisma. Give in to habits that will improve these three Qs, especially your EQ and SQ.

Now there is a 4th one, a new paradigm:

4. The Adversity Quotient (AQ): The measure of your ability to go through a rough patch in life, and come out of it without losing your mind.

When faced with troubles, AQ determines who will give up, who will abandon their family, and who will consider suicide.

Parents, please expose your children to other areas of life than just Academics. They should adore manual labour (never use work as a form of punishment), Sports and Arts.

Develop their IQ, as well as their EQ, SQ and AQ. They should become multifaceted human beings able to do things independently of their parents.

**Finally, do not prepare the road for your children. Prepare your children for the road.**




జలియన్వాలాబాగ్ దుర్ఘటనలో అమరులైన భారతీయుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా విద్యా శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. డైట్లో ఏప్రిల్ 13 న జలియన్వాలాబాగ్ దుర్ఘటన సంస్మరణ దినాన్ని పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ దురాగతానికి పరాకాష్టగా, 1919 ఏప్రిల్ 13 న జలియన్వాలాబాగ్ సంఘటనలో నిరాయుధులైన అమాయక ప్రజలను, పిల్లలను, స్త్రీల పై కాల్పులు జరిపి చంపడం బ్రిటిష్ వారి హేయమైన చర్య అని అన్నారు.

ఈ సందర్భంగా అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ, ఈ సంఘటనలో వెయ్యి మందికి పైగా మరణానికి కారకుడైన డయ్యరును అంతమొందించడానికి దేశభక్తుడైన 'ఉత్తమ్ సింగ్' ధైర్య సాహసాలతో లండన్ వెళ్లి 1940 మార్చి 13 న డయ్యర్‌ను హతమార్చి జలియన్ వాలాబాగ్ ఘటనకు ప్రతీకారం తీర్చుకోవడం, భారతదేశ స్వాతంత్ర కాంక్ష, ధైర్య సాహసాలకి చిహ్నమని అన్నారు.

నేటికీ జలియన్వాలాబాగ్ తోటలో గోడలకు తూటా దెబ్బలు కనిపిస్తాయని, నాడు అమరులైన వారికి చిహ్నంగా మనం స్వతంత్రాన్ని అనుభవిస్తున్నామని,
'నేను కంటే దేశం ముఖ్యం' అనే భావన అందరిలో ఏర్పడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు అమరులకు వందనం అర్పించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. జి. ఎస్. నాగేశ్వరరావు, అధ్యాపకులు సి. ఏ. సోమయాజులు, షేక్ అల్లావుద్దీన్, పి. హరిణి తదితరులు పాల్గొన్నారు.




# నేను ఉపాధ్యాయుణ్ణి..!



----------చంద్రమౌళి..

యూనిఫాం బట్టలేసుకుని భుజాన సంచిమోసుకుని బిరబిరా అడుగులేస్తూ బడికి చేరుకున్న పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దే బరువైన బాధ్యతగల ఉద్దీపకుడ్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

అసమానతలకతీతంగా, విజ్ఞానానికి కేంద్రంగా.. విద్యార్థుల అభ్యున్నతికి అహరహం కృషి చేసే కార్మికుడ్ని..నేను ఉపాధ్యాయుణ్ణి..

అమాయకంగా కనిపించే పిల్లల ముఖాలుపై చిరునవ్వులు విరబూయాలని పగలూ రాత్రీ వారి బాగోగులు చూసే శ్రేయోభిలాషిణి.. నేను ఉపాధ్యాయుణ్ణి...

కొందరు వీధి బాలలు, కొందరు వెనుకబడిన పిల్లలు.. ఇంకొందరు దివ్యాంగులు.. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి అన్నీ అయ్యే తల్లిని.. తండ్రిని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

పిల్లల్లో దాగిన ప్రతిభను వెలికి తీసే కళాకారుణ్ణి, వారి కలలకు రూపాన్నిచ్చే చిత్రకారుణ్ణి, వారి సృజనాత్మకతలను గుర్తించే జ్ఞాననేత్రాన్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

పిల్లలూ!.. విజయం వచ్చిందని పొంగి పోవద్దు.. అపజయం ఎదురైందని కృంగిపోవద్దు అంటూ వారికి ధైర్యం చెబుతూనే, వచ్చిన విజయాలకు లోలోపలే పొంగిపోతూ., అపజయాలకు, అవమానాలకు కుమిలిపోయే ఒంటరి అంతరంగాన్ని.. నేను మాష్టార్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

నా పిల్లల మెదడుల్లో చెత్త పేరుకుపోతున్న ప్రతి సందర్భంలోనూ.. ప్రమాదపు టంచుల వరకు పోయిన ప్రయాణం పొడవునా వారిని రక్షించుకోవడానికి తరగతి నాలుగు గోడల మధ్య తపించే ఋషిని.. స్వయంకృషిని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

నా పిల్లల కేరింతలు గలగలపారే సెలయేళ్ళైతే వాటికి మాతృకను.. పిల్లల విషయజ్ఞానాలు వెలిగేజ్యోతులైతే వాటికి ఇంధనాన్ని .. వారి ఆలోచనల రంగుల హరివిల్లుకు ఆధారాన్ని..నేను ఉపాధ్యాయుణ్ణి..

పిల్లల అద్భుతమైన గమ్యాలకు దారి చూపే దిక్సూచిని.. వారి తప్పులను సరిదిద్ది సరైన మార్గంలో నడిపించాలని ప్రయత్నించే చైతన్యాన్ని.. వారి లోపాలను వారే గ్రహించి తమనుతాము చెక్కుకునేలా చేసే శిల్పిని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

పిల్లలు సంధించిన బాణాలని నమ్మిన విశ్వాసపాత్రుణ్ణి.. వారి బంగారు భవితవ్యానికి బాటలు చూపిన మార్గదర్శిని.. మంచి మూర్తిమత్వంతో బయటకు వెళ్లేలా మలిచాలనుకునే ఆలోచనాపరుణ్ణి.. ఈ ప్రయత్నంలో నేను విజయుడనో, విఫలుడనో ఏదీ తెలియని అమాయకుణ్ణి.. ఎలాగైనా నా పిల్లలు బాగుపడాలని తపన చెందే ఆవేదన పరుడ్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి...

పిల్లలకు ప్రతి సందేహంలోనూ సమాధానంనవుతూ,. కొవ్వొత్తిలా కరిగిపోతూ వెలుగునిచ్చే కాంతి రేఖను.. నటించడం తెలియక జీవితం నేర్పిన పాఠాలను బోధించే మాష్టార్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

వారి అభ్యసన క్షేత్రంలో జిజ్ఞాసను రగిలించే సాక్షరనాగలి సాక్షిగా వైజ్ఞానిక ఫలాలు పండించే పేద రైతుని.. పేరైన హాలికుడ్ని.. ఎదిగే పైరును అడ్డుకుంటున్న కలుపు మొక్కలను ఏరిపారేసే క్షేత్రజ్ఞుడ్ని.. మానసిక శారీరక రుగ్మతలకు చికిత్స చేసే వైద్యుడ్ని.. నేను ఉపాధ్యాయుణ్ణి..

నా విద్యాభ్యాసకపడవలు సముద్రంలో నిక్షేపంగా పయనించడానికి దిక్కులు చూపించే దీపస్తంభాన్ని... అన్నింటినీ కదిలిస్తూ గమ్యాలకు పంపిస్తూ ఒక్క చోటనే ఉండిపోయి వెలుగులు చూపించే నిస్వార్థ కాంతిరాశిని.. నేను గురువుని.. ఉపాధ్యాయుణ్ణి... నేను ఉపాధ్యాయుణ్ణి!...



# చిన సూరి పద్యాలు



అభయమిచ్చె నేసు శుభశుక్రవారము
శాంతి దూత యతడు సజ్జనులకు
కన్ను మూసె క్రీస్తు కల్వరీ భూమిపై
శిలువుకు బలి యాయె చిన్న సూరి

తిలలు తైలమిడవు తిప్పక గానుగ
కలలు నిజము కావు కష్టపడక
తలలు యోచనమున యులిని చేపట్టక
శిలలు బాగుపడవు చిన్న సూరి

అప్పు చేయకుండ నతి ఖర్చు పెట్టిన
చేర రాదు కీడు చెంతకెపుడు
తప్పు చేయకుండ ధనమెంత దాచిన
చేటు రాదు దరికి చిన్న సూరి

మొగలిరేకు సొగసు వగలచూపు వనిత
నగలు దాల్చు తనువు సిగను పువ్వు
చిగురు తొడుగుచెట్టు నగవుచిందు
ముఖము
చిత్తములను దోచు చిన్న సూరి

గర్వమొకటి చాలు ఘనమైన సిరులున్న
ఉన్నవన్ని పోవు నుర్వినందు
ధైర్యమొకటి చాలు దరినేమి లేకున్న
అన్ని గెల్వ వచ్చు చిన్న సూరి

దేహము చెడరాదు దేనికీ కొరగావు
మోహము సరికాదు ముసురు బాధ
ద్రోహము పెనుబాధ దోషిగా నిలుపును
స్నేహము సుఖపాదు చిన్న సూరి

చిక్కుపడిన వలను చక్కగా సరిచేసి
చెక్కుచెదరకుండ చేతురు కద
చక్కనైన బ్రతుకు చిక్కులందు మునగ
చిక్కి యేడ్చు రేల? చిన్న సూరి

మరణమొంది కూడ మహనీయు లెల్లరు
ప్రజల గుండె లందు బ్రతికి యుండు
అట్టి దివ్యమూర్తి యంబేద్కర విభుడు
సిద్ధుడై జయించె చిన్న సూరి

ఆస్తులెన్ని దినము? లధికార మెన్నాళ్ళు?
ఎంత యందమున్న నెన్ని నాళ్ళు?
నవ్వు లెన్ని నాళ్ళు? జవ్వనమెన్నాళ్ళు?
అన్ని వచ్చి పోవు చిన్న సూరి

వర్షమున తడిసిన హర్షించి మనలేడు
ఎండ యందు నిలిచి యుండలేడు
చలికి తట్టుకొనక విలపించు మనుజుండు
అన్నిట సుఖజీవి చిన్న సూరి

కన్ను తెరచు నాడు కదలాడు మనుజుడు
కన్ను మూయు వరకు కాళ్లు కదుపు
కన్ను తెరచి మూయు కథలెన్ని గాంచిన
కన్ను గానడాయె చిన్న సూరి

రీతి యందు గలదు నీతి ప్రస్థానము
నీతి యందు గలదు జాతి ప్రగతి
జాతి యందు గలదు చేతనత్వపు శక్తి
చేతి యందె భవిత చిన్న సూరి

చెప్పబోడు మనిషి చేసిన తప్పులు
చెప్పకుండ దాచు చిత్తమందు
చెప్పకూడ నట్టి చేసిన గొప్పలు
చెప్పుకొనుచు తిరుగు చిన్న సూరి

పెక్కు మతులు నిన్ను ధిక్కరించిన గాని
హక్కు విడువ కూడ దెక్కడైన
పెక్కు వెతలు నిన్ను వెక్కిరించిన గాని
చెక్కు చెదర రాదు చిన్న సూరి

మందబుద్ధి నడత మండుటెండ నడక
నష్టదాయకమ్ము నాశనమ్ము
చిత్తశుద్ధి నడత చెప్పులున్న నడక
క్షేమదాయకమ్ము చిన్న సూరి

ధార్మిక హృదిగీతి దాతృత్వ భావన
ధ్యాస నిలిపిన యుపవాస దీక్ష
రక్ష చేయవచ్చె రంజాను పండుగ
చెడును పారద్రోల చిన్న సూరి

ఆశయమ్ము లేక యాస్తులు కూర్చిన
లక్ష్యసిద్ధి లేక లక్షలున్న
మనసున గురి లేక మనిసికి సిరులున్న
చేర రాదు సుగతి చిన్న సూరి

చెట్టు పూలు సొగసు చెంప జిగి సొగసు
చీరకట్టు సొగసు చేను సొగసు
చీమచింత సొగసు చెరకుతోట సొగసు
చిత్తశుద్ధి సొగసు చిన్న సూరి

అంత మంచి యనగ నధికార ప్రతినిధి
పరమ పాడను ప్రతి పక్షనేత
రోజు లెన్ని యైన రాజకీయమిదియె
అన్ని వర్గములకు చిన్న సూరి

స్వార్థజీవి యింట సంపద పెరిగిన
సంఘమందు నతడు చచ్చినట్లె
త్యాగమూర్తి యింట తరిగినా సంపద
చితికి చేరి బ్రతుకు చిన్న సూరి

....చిన సూర్యనారాయణ,
విశ్రాంత గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు




సామాజిక న్యాయం కోసం కృషి వేసిన మరియు భారత మొదటి కేబినెట్ సభ్యుడు, మాజీ ఉప ప్రధాని, భారత రాజ్యాంగ సభ సభ్యుడు బాబూ జగజీవన్ రామ్ చిరస్మరణీయుడని డైట్ ప్రన్సిపాల్ మాణిక్యం నాయుడు అన్నారు. డైట్ కళాశాలలో ఆయన జయంతిని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు, జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత గొట్టేటి రవి మాట్లాడుతూ బీదలు, దళితులు సమస్యలను పార్లమెంటులో వినిపించి పరిష్కారాలు సాధించిన ధీరుడని, 1935 సంవత్సరంలో ది ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను స్థాపించి, ఈ సంస్థ ద్వారా సమాజంలోని అణగారిన ప్రజలకు సమానత్వం మరియు సంక్షేమాన్ని అందించడంపై దేశం దృష్టిని కేంద్రీకరించారని అన్నారు. 30 ఏళ్లకు పైగా వరుసగా కేంద్ర శాసనసభ సభ్యుడిగా ఉన్నారని, భారతదేశంలో అత్యధిక కాలం మంత్రివర్గంలో పనిచేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించారని, 1946 మరియు 1952 మధ్య, అతను కేంద్ర కార్మిక మంత్రిగా, 1952 నుంచి 1956 వరకు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రిగా 1956 మరియు 1962 మధ్య, అతను కేంద్ర రవాణా మరియు రైల్వే మంత్రిగా , 1962-1963, అతను కేంద్ర రవాణా మరియు కమ్యూనికేషన్ల మంత్రిగా, అతను 1966-1967 మధ్య కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా, అతను 1967-1970 మధ్య ఆహార మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా, 1970-1974, 1977-1979, అతను కేంద్ర రక్షణ మంత్రిగా, 1974-1977, లో వ్యవసాయం మరియు నీటిపారుదల శాఖకు కేంద్ర మంత్రిగా, డిప్యూటి ప్రధాన మంత్రిగా సేవలందించిన కీర్తి కలవాడని జగజీవన్ రామ్ ను కొనియాడారు. నేటి నాయకులు ఆయన స్ఫూర్తిని స్వీకరించి రాజకీయరంగంనుండి సమాజ ఉన్నతికి పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో అద్యాపకులు జి.జి.ఎస్. నాగేస్వరరావు, యమ్. మహాలక్ష్మి, షేక్ అల్లాఉద్దిన్, సి.ఎ. సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.






# డైట్ లో డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జిల్లా విద్య శిక్షణ సంస్థ, భీమునిపట్నం నందు ఏప్రిల్ 13న ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు, అధ్యాపకులు జి జి ఎస్ నాగేశ్వరరావు, గొట్టేటి రవి, సోమయాజులు, ఎం. మహాలక్ష్మి, జె. మాధవి షేక్ అల్లా ఉద్దిన్ తదితరులు చాత్రోపాధ్యాయులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.



చాత్రోపాధ్యాయిని మోదు లక్ష్మి, విష్ణు మాట్లాడుతూ తమ చిన్నతనం నుండి అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఈ స్థాయికి వచ్చానని తమకు ఆర్థికంగా సామాజికంగా అనేక సదుపాయాలు లేని సమయంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి డైట్లో సీటు సంపాదించారని మరో చాత్రోపాధ్యా రోహిణి మాట్లాడుతూ, అంబేద్కర్ కాలం నాటి సామాజిక పరిస్థితులను వివరిస్తూ, ఆ సందర్భంలో స్త్రీ బాలిక విద్య ఎంత అవసరమో నాడే అంబేద్కర్ గుర్తించారని, అందుకే అందరూ చదివి ఎదగాలని ఆయన కోరుకున్నారని, ఆయన అదే మార్గం లో ఎదిగి దేశానికే కీర్తిని తీసుకువచ్చారని, దేశవ్యాప్తంగా ఉన్న బడుకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారని, 'బానిసలుగా బతకొద్దు, వాటిని బలిస్తారు - పులులు వలె బ్రతకండి వాటిని బలి ఇవ్వరు' అనే ఆయన మాటలను రోహిణి ఉద్ఘాటిస్తూ చైతన్యవంతమైన ప్రసంగాన్ని చేసింది మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల ఫలితంగా ఆయన కృషి ఫలితంగా అందరికీ సమాన హక్కులు ఇవ్వబడ్డాయని సమాన అవకాశాలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని అందరూ పైకి రావాలని కోరారు. అధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు నేటికీ అనేకులకు ఎండమావి గానే మిగిలిపోయాయని, సమానత్వ భావన ఇంకా అనేక మెదడులో చేరలేదని, విద్యావంతులుగా రేపటి ఉపాధ్యాయులుగా మీరందరూ గ్రామాలలో మీకు సమానత్వ భావనను, సౌభాతృత్వ భావన పెంపొందించడానికి కృషి చేయాలని, దీనికోసం అంబేద్కర్ భావజాలం చదివి అర్థం చేసుకుని వాటి సాధన కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులు అంబేద్కర్ పై గీతాలు ఆలపించారు.










# డైట్ లో ఘనంగా శ్రీ శ్రీ జయంతి

శ్రీ శ్రీ జయంతి ఏప్రిల్ 30 సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వారి సహకారంతో జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నందు ఏప్రిల్ 26న శ్రీ శ్రీ జీవిత చరిత్ర సంఘటనపై వ్యాసరచన పోటీ నిర్వహించడం అయినది. రెండో సెమిస్టర్ శాస్త్ర ఉపాధ్యాయులు ఈ పోటీలలో పాల్గొన్నారు. 28 వ తేదీన శ్రీశ్రీ రచనా శైలిపై వకృత్వ పోటీలను డైట్ లో నిర్వహించడమైనది. శ్రీశ్రీ సాహిత్యాన్ని, ఆయన రచనల ఉదహరిస్తూ నవ యుగ కవిగా శ్రీ శ్రీ గొప్పదనాన్ని చాత్రోపాధ్యాయులు తమ ప్రసంగాలలో చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు మహారాజా రెండవ విజయరామరాజు మెమోరియల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ అయిన కె.ఎస్.ఆర్. కృష్ణారావు మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) గొప్ప విప్లవ కవి అని, ఆయన రచనలు సాహిత్యం అర్థం చేసుకోవడం ద్వారా అభ్యుదయ భావాలను నేటి యువతలో పెంపొందించవచ్చునని ఆయన అన్నారు. విద్యార్థులలో సాహిత్య అభిలాష, పుస్తక పఠనం, విజ్ఞాన అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను 'సాహిత్య హిందీ ప్రేమీ మండలి' నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వ్యాసరచన, వకృత్వ పోటీలలో విజేతలకు ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు బహుమతులు అందజేశారు. వ్యాసరచన (తెలుగు భాష) పోటిలలో జి. మమత రాణి, ఆర్. శ్యామల, కే. గాయత్రి లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందగా, జె.వెంకటలక్ష్మి కన్సోలేసన్ బహుమతి పొందింది. వ్యాసరచన (హిందీ బాష) పోటిలలో జి.హిమ షామీర బాల, పి.రాజేశ్వరి, షేక్ వజిదా బషీరలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు



పొందారు. వకృత్వ పోటీలలో జి.దుర్గ నందిని, ఆర్.శ్యామల, బి.కేజియలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందగా, యమ్. హరిప్రియ కన్సోలేసన్ బహుమతి పొందింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్, అధ్యాపకులు జి.జి.ఎస్. నాగేశ్వరరావు, గొట్టేటి రవి, సి.ఏ. సోమయాజులు, జె. మాధవి షేక్, అల్లావుద్దీన్, ఎం. మహాలక్ష్మి, ఎస్. త్రినాధరావు, పి. హరిణి తదితరులు పాల్గొన్నారు.













# మే11 న జాతీయ సాంకేతిక దినోత్సవం

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 11న జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవానికి ముఖ్యమైన చారిత్రక ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం ఈ రోజున, విద్యార్థులు, అధికారులు భారతదేశ శాస్త్రవేత్తలు వారి విజయాలకు గౌరవం ఇస్తారు. మే 11, 1998 న పోఖ్రాన్‌లో అణ్వాయుధాలను విజయవంతంగా పరీక్షించినప్పటి నుండి ఈ రోజు భారతదేశం యొక్క సాంకేతిక పురోగమనాల సాధనగా స్మరించబడుతుంది. మొదటిసారి రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వద్ద అణు పరీక్షలు మే 18, 1974 లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి హయాంలో జరిగాయి. రెండవ సారి 1998 లో ప్రధాని శ్రీ వాజపాయ్ గారి హయాంలో అణు పరీక్షలు జరిగినప్పటి నుండి ఈ తేదీన జాతీయ వైజ్ఞానిక దినోత్సవం జరుపబడుతుందని భారత ప్రభుత్వం అప్పుడే ప్రకటించింది. ఈ అణుపరీక్షలకు 'ఆపరేషన్ శక్తి' అని పేరు పెట్టారు. ఇదే రోజునే అదనంగా మొట్టమొదటి స్వదేశీ విమానం "హంసా -3" పరీక్షించబడింది. అంతేకాకుండా, అదే రోజున భారతదేశం త్రిశూల్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. 1999 నుండి ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. ఈ అణు పరీక్షలతో భారత్ అణ్వస్త్ర దేశంగా అవతరించింది.

జాతీయ సాంకేతిక దినోత్సవం 2022 యొక్క థీమ్ "స్థిరమైన భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీలో సమగ్ర విధానం (ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్)". ఈ థీమ్ ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. జాతీయ సాంకేతిక దినోత్సవంను డైట్ లో 2022 లో ఘనంగా నిర్వహించడమైనది.

1947 నుంచి ఇప్పటివరకూ ఒక దేశంగా మనం సాధించిన ఘన విజయాలను ఒక్కసారి నెమరేసుకుంటే.. విస్పష్టంగా అందరికీ కనిపించేవి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో సాధించిన ప్రగతే. సామాన్యుల బతుకులపైనా ప్రభావం చూపిన ఆవిష్కరణలు, పరిశోధనలు కోకొల్లలు. అంగారకుడి పైకి చౌకగా నౌకను పంపామని... ఏకకాలంలో 104 ఉపగ్రహాలను ప్రయోగించడంలో విజయం సాధించామన్నది ఎంత నిజమో... దిగుమతులపై ఆధారపడిన దశ నుంచి కావాల్సినంత పండించుకుని తినడమే కాకుండా... ఎగుమతులూ చేస్తున్న ఆహార, పాడి సమృద్ధి కూడా అంతే వాస్తవం.

అనుకూలమైన విధానాలూ తోడవడంతో ఆహారం, పాలు, పండ్లు, కాయగూరలు, వ్యాక్సిన్లు, మందుల తయారీలో ఇంకొకరిపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా పోయింది. రక్షణ రంగంలోనూ సొంతంగా మన కాళ్లపై మనం నిలబడగలిగే స్థాయికి భారత్ ఎదిగింది. ఎదుగుతోంది కూడా. 1947లో స్థూల జాతీయోత్పత్తిలో శాస్త్ర పరిశోధనలకు కేటాయించింది 0.1 శాతం మాత్రమే అయినప్పటికీ గత దశాబ్ద కాలంలో ఇది ఒక శాతానికి కొంచెం దిగువన మాత్రమే ఉండటం కొంత ఆందోళన కలిగించే అంశం. మొత్తమ్మీద శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో స్వాతంత్ర్యానంతరం మనం సాధించిన ఘన విజయాలను స్థూలంగా తరచి చూస్తే..

**హరిత విప్లవం...**

1947లో దేశం పండించిన గోధుమలు కేవలం 60 లక్షల టన్నులు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి లేని నేపథ్యంలో అప్పట్లో అమెరికా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది. అయితే భూ సంస్కరణలతోపాటు భాక్రా–నంగల్, శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను చేపట్టడంతో పరిస్థితిలో మార్పులు మొదలయ్యాయి. సొంతంగా ఎరువుల ఉత్పత్తి కూడా చేపట్టడం, వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఫలితంగా 1964 నాటికి గోధుమల ఉత్పత్తి రెట్టింపు

అయ్యింది. అయినప్పటికీ దేశీయ అవసరాలకు సరిపోని పరిస్థితి. మెరుగైన వంగడాలను అభివృద్ధి చేసేందుకు భారత వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త బెంజిమన్ పియరీ పాల్ చేపట్టిన పరిశోధనలు 1961లో ఫలప్రదమవడంతో గోధుమ దిగుబడులు గణనీయంగా పెరిగాయి. చీడపీడల బెడద కూడా తగ్గింది. ఈ నేపథ్యంలో అధిక దిగుబడులిచ్చే వంగడాల అభివృద్ధే లక్ష్యంగా హరిత విప్లవం మొదలైంది. గోధుమతోపాటు, వరి, మొక్కజొన్న, జొన్న వంటి పంటల్లో కొత్త వంగడాలు వృద్ధి చేయడం మొదలైంది. 1947 లో బెల్ ల్యాబ్స్ తొలి ట్రాన్సిస్టర్‌ను తయారు చేయగా.. అప్పట్లో దాన్ని మనుషులు చేతులతో తయారు చేసే పరిస్థితి ఉండేది. ఈనాటి ట్రాన్సిస్టర్ సైజు ఎంతుంటుందో తెలుసా? సూదిమొనపై చాలా సులువుగా పదికోట్ల ట్రాన్సిస్టర్లను పెట్టేయవచ్చు. ఎంఎస్ స్వామినాథన్ వంటి శాస్త్రవేత్తలు తమదైన సహకారం అందించారు.

### క్షీర విప్లవం...

స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆహారంతోపాటు పాల ఉత్పత్తులను కూడా దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. పసిపిల్లలకు వాడే పాల ఉత్పత్తులు, వెన్న, చీజ్ వంటివి దిగుమతయ్యేవి. 1955 లో భారత్ యూరప్ నుంచి మొత్తం 500 టన్నుల వెన్న, మూడు వేల టన్నుల పిల్లల ఆహారాన్ని దిగుమతి చేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గుజరాత్‌లో కైరా డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ప్రారంభంతో ఈ పరిస్థితిలో మార్పులు మొదలయ్యాయి. స్వాతంత్ర్యానికి ఏడాది ముందు ఈ సంస్థ త్రిభువన్ దాస్ పటేల్ నేతృత్వంలో ప్రారంభమైంది. 1949 లో తన పై చదువులకు సహకరించిన ప్రభుత్వానికి ఇచ్చిన మాటకు అనుగుణంగా వర్ఘీస్ కురియన్ గుజరాత్‌లోని ఆనంద్‌కు రావడం, అమూల్ ప్రారంభంతో దేశంలో క్షీర విప్లవం మొదలైంది. తొలినాళ్లలో అమూల్ సేకరించే పాల సరఫరా విషయంలో కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. పాలపొడి తయారీ టెక్నాలజీ అప్పట్లో యూరోపియన్ దేశాల్లో మాత్రమే ఉండేది. పైగా వాళ్లేమో బర్రెపాలను పొడిగా మార్చలేమని చెప్పేవారు. కానీ.. కురియన్‌తో పాటు అమూల్‌లో పనిచేసిన హెచ్.ఎం.దహియా అనే యువ డెయిరీ ఇంజినీర్ ప్రయోగాలు చేపట్టి బర్రెపాలను పొడిగా మార్చవచ్చునని నిరూపించారు. ప్రపంచంలోనే ఇది తొలిసారి కావడం చెప్పుకోవాల్సిన విషయం. పెయింట్ పిచికారి చేసే యంత్రం, గాలిని వేడి చేసే యంత్రాల సాయంతో తయారైన ఈ టెక్నాలజీ కాస్తా దేశంలో పాల దిగుబడి అవసరానికి మించి పెరిగేలా చేసింది. ఎంతలా అంటే... ప్రపంచమంతా కోవిడ్–19 తో సతమతమవుతున్న సమయంలో భారత్ ఏకంగా 550 కోట్ల రూపాయల విలువ చేసే పాల ఉత్పత్తులను ఎగుమతి చేసేంత!

### ఉపగ్రహాలు, సమాచార విప్లవం...

1960 లలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ ఛైర్మన్‌గా విక్రమ్ సారాభాయ్ సమాచార ప్రసారాలు, రిమోట్ సెన్సింగ్, వాతావరణ అంచనాల కోసం ఉపగ్రహ టెక్నాలజీని వాడుకోవాలని అంటూంటే.. ఆయన్ను నమ్మేవారు చాలా తక్కుమంది మాత్రమే ఉండేవారు. సొంతంగా రాకెట్లు తయారు చేసే జ్ఞానమెక్కడిదని చాలామంది విమర్శించేవారు కూడా. విక్రమ్ సారాభాయ్ ఉపగ్రహాల సాయంతో దేశంలో విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి రంగాల్లో వృద్ధి సాధించాలని కలలు కనేవాడు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) స్థాపనతో ఈ కలల సాకారం మొదలైంది. దశాబ్దకాలంలోనే దేశం సొంతంగా రాకెట్‌ను తయారు చేయడంతోపాటు అంతరిక్ష ప్రయోగాలను శాంతి కోసం వాడుకోవచ్చునని నిరూపించారు. ఆర్యభట్ట ఉపగ్రహం సాయంతో శాటిలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పెరిమెంట్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో అంతరిక్ష రంగంలో భారత్ తన ముద్రను వేయడం మొదలుపెట్టింది. తరువాతి కాలంలో ఇన్‌శాట్, ఐఆర్ఎస్ శ్రేణి ఉపగ్రహాల ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఆఖరుకు చంద్రయాన్-1 తో జాబిల్లిపై నీటి ఛాయలను నిర్ధారించగలగడంతోపాటు తొలి ప్రయత్నంలోనే అంగారకుడిని అందుకున్న దేశంగానూ రికార్డు స్థాపించింది. హాలీవుడ్ సినిమా కంటే తక్కువ బడ్జెట్‌తో అంగారకుడిపైకి మంగళ్‌యాన్ ఉపగ్రహాన్ని పంపించడం వెనుక ఉన్న భారతీయ శాస్త్రవేత్తల మేధకు ప్రపంచం జేజేలు కొట్టింది. వీశాట్ టెక్నాలజీ వాడకం ద్వారా 1980 లలో బ్యాంకింగ్ సేవలు దేశం మూలమూలలకు చేరుకుంది. ఉపగ్రహాల సాయంతో తుపానులను ముందుగా గుర్తించడం వీలు కావడంతో వేలాది ప్రాణాలను రక్షించగలుగుతున్నాం.

### ఫార్మా, వ్యాక్సిన్ తయారీల్లో...

మీకు తెలుసా... ప్రపంచం మొత్తమ్మీద వేసే ప్రతి వ్యాక్సిన్‌లో మూడో వంతు భారత్‌లోనే తయారవుతున్నాయని వ్యాక్సిన్లు మాత్రమే కాదు.. ఫార్మా

రంగంలోనూ భారత్ సాధించిన ప్రగతి కచ్చితంగా ఎన్నదగ్గదే. జెనెరిక్ మందుల తయారీతో పేద దేశాల్లో హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతున్న లక్షలాది ప్రాణాలను కాపాడగలగడం ఆషామాషీ వ్యవహారం ఏమీ కాదు. మేధాహక్కుల పేరుతో విపరీతమైన లాభాలను గడించే ఫార్మా కంపెనీల ఆటలకు అడ్డుకట్ట పడిందిలా. విదేశీ ఫార్మా కంపెనీల దోపిడీకి చెక్ పెట్టే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1954 లో హిందుస్థాన్ యాంటీబయాటిక్స్‌ను ప్రారంభించింది. ఆ వెంటనే సోవియెట్ యూనియన్ సాయంతో హైదరాబాద్‌లో ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ఐడీపీఎల్) ఏర్పాటు జరిగింది. నేషనల్ కెమికల్స్ లాబొరేటరీ, రీజనల్ రీసెర్చ్ లాబొరేటరీ (తరువాతి కాలంలో దీని పేరును ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీగా మార్చారు), సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రభుత్వ సంస్థలు తమ వంతు పాత్ర పోషించడంతో అనతి కాలంలోనే అటు వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల తయారీ మొదలుకొని ఇటు మందుల తయారీలోనూ ప్రపంచ గుర్తింపు పొందే స్థాయికి ఎదగగలిగాం. 1970 లో పేటెంట్ హక్కుల్లో మార్పులు రావడంతో దేశంలో జెనెరిక్ మందుల వెల్లువ మొదలైంది. సిప్రోఫ్లాక్సిన్, డైక్లోఫెనాక్, సాల్‌బుటమాల్, ఒమిప్రాజోల్, అజిత్రోమైసిన్ వంటి మందులను భిన్నమైన పద్ధతిలో తయారు చేసి పేటెంట్ రాయల్టీల చెల్లింపుల సమస్యను అధిగమించగలిగారు.

**సి–డాట్‌తో టెలికామ్ రంగంలో పెనుమార్పులు...**

స్వాతంత్ర్యం వచ్చే సమయానికి అనేక ఇతర రంగాల మాదిరిగానే టెలికామ్ రంగంలోనూ విదేశీ కంపెనీల హవా నడుస్తూండేది. విదేశీ మారక ద్రవ్యం నిల్వలు తక్కువగా ఉండటం.. విదేశీ కంపెనీలేమో విపరీతమైన ధరలను వసూలు చేస్తున్న నేపథ్యంలో టెలికామ్ రంగంలోనూ స్వావలంబనకు ఆలోచనలు మొదలయ్యాయి. 1970 లలో ఒక ఫోన్ కనెక్షన్ కావాలంటే ఎంత కాలం వేచి ఉండాల్సి వచ్చేదో కొంతమందికి అనుభవమే. గ్రామీణ ప్రాంతాల్లో సమాచార వ్యవస్థలు అస్సలు ఉండేవే కావు. ఈ నేపథ్యంలో 1960 లలో  టెలికామ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటైంది.

పూర్తి స్వదేశీ టెక్నాలజీతోనే టెలిఫోన్ ఎక్స్ఛేంజీని ఏర్పాటు చేసే ప్రయత్నానికి శ్రీకారం పడింది. 1973లో వంద లైన్లతో తొలి ఎలక్ట్రానిక్ స్విచ్ తయారవడంతో టెలికామ్ రంగంలో దేశీ ముద్రకు బీజం పడినట్లు అయ్యింది. అదే సమయంలో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, ఐఐటీ బాంబేలు మిలటరీ అవసరాల కోసం డిజిటల్ ఆటోమెటిక్ ఎలక్ట్రానిక్ స్విచ్‌లను అభివృద్ధి చేశాయి. 1984 లో శ్యామ్ పిట్రోడా నేతృత్వంలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమ్యాటిక్స్ (సీ–డాట్) ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సొంత టెలిఫోన్ ఎక్స్ఛేంజీల నిర్మాణం మొదలైంది. ఈ టెక్నాలజీని ప్రైవేట్ రంగానికి ఉచితంగా మళ్లించడంతో మల్టీనేషనల్ కంపెనీల గుత్తాధిపత్యానికి తెరపడింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ సమాచార వ్యవస్థలు ఏర్పడటం మొదలైంది. ఏసీల అవసరం లేకుండా.. అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల భారతీయ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ టెక్నాలజీ సీ–డాట్ అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకూ సాయపడటం కొసమెరుపు!

**రైల్వేల కంప్యూటరీకరణ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ...**

ఐబీఎం, ఐసీఎల్... స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో డేటా ప్రాసెసింగ్ పరిశ్రమలో ఆధిపత్యం చలాయించిన రెండు కంపెనీలు ఇవి. రెండూ విదేశీ బహుళజాతి కంపెనీలే. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతోపాటు రక్షణ, పరిశోధన సంస్థల్లోనూ ఈ కంపెనీలు తయారు చేసిన డేటా ప్రాసెసింగ్ యంత్రాలనే వాడేవారు. విదేశాల్లో వాడిపడేసిన యంత్రాలను భారత్‌కు తెచ్చి అధిక ధరలకు లీజ్‌కు ఇచ్చేవి ఈ కంపెనీలు.

నేషనల్ శాంపిల్ సర్వే, అణురియాక్టర్ తయారీ వంటి ప్రాజెక్టుల కోసం ఈ డేటా ప్రాసెసింగ్ యంత్రాల అవసరమైతే భారత్‌కు ఎంతో ఉండేది. ఈ అవసరాన్ని ఐబీఎం, ఐసీఎల్‌లు రెండూ తమకు అనుకూలంగా మలచుకున్నాయి. ఈ నేపథ్యంలో వీరి గుత్తాధిపత్యానికి తెరవేసే ప్రయత్నంలో భాగంగా హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్లను సొంతంగా తయారు చేసుకోవాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. 1970 లలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్), కంప్యూటర్ మెయింటెనెన్స్ కార్పొరేషన్ (సీఎంసీ)లను స్థాపించింది. ఈ సంస్థల ద్వారా జరిపిన ప్రాథమిక పరిశోధనల ఫలితంగా ప్రపంచంలోనే అత్యంత సమర్థమైన రైల్వే రిజర్వేషన్ ప్రాజెక్టు 1986 కల్లా అందుబాటులోకి వచ్చింది.

**ఇవి మాత్రమే కాదు..**

మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు తద్వారా మత్స్యకారులకు తగినంత జీవనోపాధి కల్పించేందుకు కూడా స్వాతంత్ర్యం తరువాతే ప్రయత్నాలు మొదలయ్యాయి. 1970 లలో తొలి పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఫిష్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ స్థాపనతో మొదలైన ఈ కార్యక్రమం తరువాతి కాలంలో బహుముఖంగా విస్తరించింది. పలు రాష్ట్రాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు సంస్థలు, కార్యక్రమాలు మొదలయ్యాయి.



# ఎండాడ ఫౌండేషన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడం కొరకు ఉపాధ్యాయులు తల్లి దండ్రులు కలసి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్. చంద్రకళ అన్నారు. ప్రభుత్వ ఫౌండేషన్ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు ఫౌండేషన్ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాడ పరిసర ప్రాంతాలలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి చదువు తీరును వ్యక్తిగతంగా పరిశీలన చేశానని పిల్లలు బాగా చదువుతున్నారని వెనుకబడిన విద్యార్థులు కారణం విశ్లేషించగా, ఎక్కువకాలం పాఠశాలకు హాజరు కాకపోవడం, పండుగలు శుభకార్యాల పేర్లతో ఊర్లకు వెళ్లిపోవడం వల్ల విద్యార్థులు వెనుకబడతారని గమనించారని ఆమె అన్నారు. కాబట్టి బాధ్యతతో బోధించే ఉపాధ్యాయులు ఉన్న ఈ పాఠశాలలో పిల్లలు బడి మానకుండా ప్రతిరోజు హాజరు కావడం వల్ల విద్యలో పురోభివృద్ధి సాధిస్తారని పలికారు. ఎనిమిదవ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా మా సహకారం ఉంటుందని ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులలో మంచి నైపుణ్యాలు ఉన్నాయని ఈ వేసవి సెలవులలో తల్లిదండ్రులు వారి ఇళ్ళ వద్ద వాటిని మెరుగుపరిచి అభివృద్ధి చేయాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి పైడపునాయుడు మాట్లాడుతూ పెద్ద ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే జరిగే ఇటువంటి గ్రాడ్యుయేషన్ ఉత్సవాలను మన ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలో నిర్వహించడం అరుదని, ఆ గౌరవం ఈ పాఠశాలకు దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా విద్యాశిక్షణ సంస్థ ఆధ్యాపకుడు గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రగతి సాధించిన ఈ విద్యార్థులు వేసవి సెలవుల్లో వెనుకబాటు చెందకుండా ఉపాధ్యాయులు ఇచ్చిన కార్యాచరణ ప్రణాళికను ఇంటివద్ద తల్లిదండ్రులు అమలు చేయించాలని, టెక్నాలజీ ద్వారా అందించిన విజ్ఞాన అంశాలను పిల్లలు చూసుకోవడానికి ఒక గంట పాటు మొబైల్ ఫోన్ను పిల్లలకు అందుబాటులో ఉంచి, వారి ప్రక్కనే తల్లిదండ్రులు ఉండి వారి సమక్షంలోనే విద్యార్థులు ఫోను వాడినట్లుగా చూడాలని ఆయన అన్నారు.



ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రెండవ తరగతి విద్యార్థిని జాహ్నవి ఎండాడ గ్రామం గురించి, పాఠశాల గురించి తను చేసిన ప్రసంగానికి ముఖ్య అతిథులు పేరెంట్స్ అందరూ ముగ్దులయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ ఉపాధ్యాయులు తిరుమల రావు, రాధా రాణి, భవాని, జ్ఞానేశ్వరి గ్రామ పెద్దలు చంటి విద్యా కమిటీల అధ్యక్షులు సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మండలం, వెంకుపాలెం గ్రామం నందలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 71 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీ దేవానంద రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ స్కూల్ ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పనిచేయడంతో తల్లి దండ్రులు నమ్మకంగా తమ పిల్లలను ఇదే స్కూల్ కు పంపిస్తున్నారని, వారు భవిష్యత్తుకు టీచర్లు భరోసా ఇస్తున్నారని అన్నారు.

కార్యక్రమానికి హాజరైన మండల విద్య శాఖాధికారిని శ్రీమతి సాయి శైలజ, జెడ్.పి.టి.సి. శ్రీమతి శుక్ల రమణమ్మ, యమ్.పి.పి. శ్రీమతి రాజేశ్వరి, స్కూల్ కమిటీ చైర్మన్ తదితరులు మాట్లాడుతూ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీ గోపినాథ్ తదితరుల అవిశ్రాంతంగా చేస్తున్న కృషి ఫలితంగా



వెంకునాయుడు ప్రాథమిక పాఠశాల ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు, పరిసర ప్రాంత స్కూల్స్ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు హాజరయినారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన ప్రదర్శనలు, పిల్లల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

*******





## DIET faculty in Training Module Development team

Sri G G S Nageswara Rao, DIET English faculty has participated the Module development workshops in 2 spells in SCERT AP, Vijayawada, from 20.04.23 to 22.04.23 & from 27.04.23 to 28.04.23. The module is for the School Assistants Induction training those who are appointed directly or through promotion since 2018. The training programmes will be held in May 2nd week onwards. Smt. B. Madhumathi, SRP, Hindi has also participated in the training module for Hindi subject in the above-mentioned dates. ***



# సాగర తీర పరిశుభ్రత లో భీమిలి డైట్

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున రావు గారి పిలుపు మేరకు ఏప్రిల్ 30వ తేదీ ఆదివారం తెల్లవారు జాముననే జోడిగుళ్ళు పాలెం ఏరియా నందలి బీచ్ ప్రాంతమంతా పరిశుభ్రం చేయడమైనది. జిల్లా విద్యాశాఖ సంస్థ భీమునిపట్నం ప్రథమ, ద్వితీయ సంవత్సర ఛాత్రోపాధ్యాయులందరూ భీమిలి డైట్ హాస్టల్ నుండి విద్య శాఖ ఏర్పాటు చేసిన రెండు బస్సులలో ఉదయం ఆరు గంటలకే చేరుకొని, డైట్ అధ్యాపకులతో కలిసి ప్రిన్సిపాల్ శ్రీ యు. మాణిక్యం నాయుడు గారు, విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి గారు శ్రీమతి ఎల్. చంద్రకళ నాయకత్వంలో జోడిగుళ్ళు ప్రాంతం బీచ్, తెన్నేటి పార్కు దిగువ భాగంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను ఏరి వేయడం జరిగింది. గతంలో భీమునిపట్నం బీచ్ ప్రాంతం, సాగరనగర్ బీచ్ ప్రాంతం, ఇలా ప్రతి రెండు నెలలకు ఒకసారి సాగర తీరాన్ని పరిశుభ్రం చేయడంలో డైట్ అధ్యాపకులు విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాత్రోపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, రెవెన్యు, జివియంసి సిబ్బంది, పలు నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




















# బైజూస్ ట్యాబుల వినియోగం, నిర్వహణల పై ఆన్‌లైన్ శిక్షణ


ఎనిమిదవ తరగతి విద్యార్థులు వినియోగిస్తున్న బైజుస్ కంటెంట్ గల ట్యాబుల వినియోగం నిర్వహణపై ఉమ్మడి విశాఖపట్నంలో జిల్లాలో గల ఐదు వేలు మంది ఉపాధ్యాయులకు ఒకేరోజు వివిధ స్మార్ట్ ల ద్వారా ఆన్లైన్లో డైట్ అధ్యాపకులు ఏప్రిల్ 11వ తేదీన శిక్షణ ఇచ్చారు. మొదటగా తొమ్మిది గంటల 15 నిమిషాల నుండి 10 గంటల వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాల నుండి 1000 మంది ఉపాధ్యాయులకు రెండవ స్లాట్ లో అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఎనిమిది మండలాల నుండి 1000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడమైనది. తదుపరి స్లాట్ లో అనకాపల్లి జిల్లా నుంచి ఏడు మండలాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి ఒక మండలానికి కలిపి 1000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం అయినది. తదుపరి స్లాట్లో అనకాపల్లి మండలం నుండి 12 మండలాల ఉపాధ్యాయులు వెయ్యి మందికి శిక్షణ ఇవ్వడం అయినది మధ్యాహ్నం 12 నుండి 1:00 వరకు,



అనకాపల్లి మండలంలోని తొమ్మిది మండలాలలో ఉపాధ్యాయులకు మధ్యాహ్నం రెండు నుంచి మూడు వరకు ఎలమంచిలి తో పాటు విశాఖపట్నం జిల్లాల నుండి ఏడు మండలాల్లో వెయ్యి మంది ఉపాధ్యాయులకు చివరగా పెందుర్తి, విశాఖపట్నం అర్బన్ మండలాలకు ఉపాధ్యాయులకు బైజుస్ కంటెంట్ వినియోగం ట్యాబు నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ట్యాబ్ పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని, నిర్వహణలో ఏర్పడే సమస్యలకు పరిష్కారం తెలుసుకొని ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు అన్నారు. డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, జి.జి.ఎస్. నాగేశ్వరరావు, షేక్ అల్లావుద్దీన్లు ట్యాబ్ లో తరచుగా వచ్చే సమస్యలు ఆ సమస్యలకు నివారణ మార్గాలని ఏ ఏ సమస్యకు పరిష్కారం ఏ విధంగా చేయాలో ఆన్లైన్లో కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పాడేరు జిల్లా బైజుస్ జిల్లా నోడల్ అధికారి శివ కుమార్ అనకాపల్లి జిల్లా నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి విశాఖపట్నం జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ, సత్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.










## School visits by the Principal and Lecturers during the month of April 2023.

డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు 2023 ఏప్రిల్ నెల యందు వివిధ జి.వి.యం.సి. పాఠశాలలను తనిఖీ చేసారు. అధ్యాపకులు ఎల్.సుధాకర్, పి. హరిణి, జె.మాధవి లు ఏప్రిల్ 4వ తేదిన చీడికాడ మండలం నందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పలు రికార్డులను, ఉపాధ్యాయుల పని తీరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వరాహపురం, జి.కొత్తపల్లి, చిన గోగాడ నందలి పాఠశాలలను పరిశీలించారు. జి.జి.యస్. నాగేశ్వరరావు, గొట్టేటి రవి, సీ.ఏ. సోమయాజులు ఏప్రిల్ 12 న V. Madugula మండలం నందలి 1. MPPS, V. Madugula, 2. MPPS, Veeranarayanam, 3.Z.P.H.S., Veeranarayanam, 4.M.P.P.S., Gotivada, 5.Z.P.H.S., Gotivada . లను తనికిచేసి పరిశీలించారు. అధ్యాపకులు సీ.ఏ. సోమయాజులు పెందుర్తి మండలంలోని దొగ్గవనిపాలెం, గుర్రం పాలెం, వి.జుత్తాడ, ప్రాధమిక పాఠశాలలను, ఆనందపురం మండలం నందలి దిబ్బదపాలెం, ఈగవానిపలెం ప్రాధమిక పాఠశాలలను, విశాఖ అర్బన్ నందలి సాలి  ట, చెంగాల్రావుపేట, అత్చుతరామ పాఠశాల, కోటవీధి ప్రాధమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేసారు. అధ్యాపకుడు సారిపల్లి త్రినాధారావు విశాఖ అర్బన్ మండలంలో ఆర్.బి.యం. యూపి స్కూల్, సీతంపేట ప్రాధమిక పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల ప్రగతి ని పరిశీలించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేసారు. అధ్యాపకురాలు జె. మాధవి ఆనందపురం మండలం నందలి తర్లువాడ, రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఆమె విశాఖ అర్బన్ మండలంలో ఇసుక తోట, వెంకోజి పాలెం, హెచ్ బి కాలని, సుభాశ్ నగర్, ఆసివాని పాలెం, దుర్గాపురం, ఉర్దూ బాలికల జి.వి.యం.సి. పాఠశాలలను ఏప్రిల్ 1, 4, 10, 13, 17, 21 తేదిలలో సందర్శించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కొన్ని స్కూల్స్ లో స్మార్ట్ టివిలను విద్య బోధనలో తగు కంటెంట్ ను వాడుతూ టివి లను సద్వినియోగం చేస్తున్నారు. గొట్టేటి రవి ఏప్రిల్ 29 న చినగదిలి మండలంలోని పి.యం. పాలెం, ఎండాడ ప్రాధమిక పాఠశాలలను సందర్శించి గ్రాడ్యుయేషన్ డే, ప్రగతి పత్రాల పంపిణి కార్యక్రమాలలో పాల్గొన్నారు.


GVMCPS, SubhashNagar, Visakhapatnam on 17.4.2023.


ZPHS, Veeranarayamnam. V.Madugula mandal in 12.4.23

Photo Gallery of School visits by the Principal and Lecturers during the month of April 2023.
















































I helped an old man











ప్రతిఏటా మే 22 న 'జీవ వైవిధ్య దినోత్సవం' జరుపుకుంటారు.భూమిపై జీవాల మధ్య భేదాన్నే జీవివైవిధ్యం అంటారు. 2010 ని అంతర్జాతీయ జీవవైవిధ్య సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల పలు జాతులు జీవనవైవిధ్యం 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామ క్రమం. మన జీవనశైలి కారణంగా పర్యావరణంలో ఎన్నోమార్పులు, కాలుష్యం పెరిగి భూగోళం వేడెక్కి జీవవైవిధ్యం దెబ్బతింటోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచంలోని 12 మహా జీవవైవిధ్య ప్రాంతాల్లో ఒకటిగా పేరొందిన ఇండియాలో సుమారు 45 వేల వృక్షజాతులు, 77 వేల జంతు జాతులు ఉండేవి. అవన్నీ క్రమంగా 10 శాతానికిపైగా అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. అంతేకాదు గత మూడు దశాబద్ధాలలో 50 శాతానిపైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వరనరులు కనుమరుగయ్యాయి. అలాగే ఈ మధ్యే జన్యుమార్పిడి కూడా జీవివైవిధ్యాన్ని భారీగా దెబ్బతీస్తోందంటున్న పరిశోధకులు..ప్రపంచ వ్యాప్తంగా ప్రతిఏటా 10 వేల జాతుల జీవరాశులు అంతరించిపోయాయని...అవి అంతరిస్తే మానవ మనుగడకు ప్రమాదకరమని హెచ్చరిస్తూమొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిస్తున్నారు.

జీవవైవిధ్య సమస్యలపై అవగాహన మరియు అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి డిసెంబరు 2000లో 'మే 22' ని అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం International Day of Biodiversity (IDB) గా ప్రకటించింది. 1993 చివరలో UN జనరల్ అసెంబ్లీ యొక్క రెండవ కమిటీ మొదటిసారిగా రూపొందించినప్పుడు, డిసెంబర్ 29 (బయోలాజికల్ డైవర్సిటీ యొక్క కన్వెన్షన్ అమలులోకి వచ్చిన తేదీ), బయోలాజికల్ డైవర్సిటీ కోసం అంతర్జాతీయ దినోత్సవంగా నియమించబడింది. 22 మే 1992 న నైరోబీ ఫైనల్ యాక్ట్ ఆఫ్ ది అడాప్షన్ ఆఫ్ ది కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ ద్వారా కన్వెన్షన్ పాఠాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం కూడా ఈ దినోత్సవం జరుపుకుంటారు.

మన శీతోష్ణ స్థితులు, జీవ వైవిధ్యం (బయోడైవర్సిటీ), హిమానీ నదాలు, సముద్రాలపై వాతావరణ మార్పు కలగజేసే ప్రభావాన్ని మనం అర్థం చేసుకోవలసి ఉంది. వాటితో ఎలా సర్దుకుపోవాలో కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వివిధ దేశాలలోనూ, దేశాల మధ్యా పెరుగుతున్న దొంగతనాలు, అక్రమ వ్యాపారం వంటి – ప్రకృతి జీవ వైవిధ్యం ఎదుర్కొంటున్న సవాళ్ళను గుర్తించడం. జీవ వైవిధ్య పరిరక్షణ, నిర్వహణలకు సంబంధించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని పరస్పరం అందించుకోవడం ద్వారా జీవ వైవిధ్య రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవడం, సంయుక్త పరిశోధన కార్యక్రమాలను నిర్వహించడం, జీవ వైవిధ్యానికి కలిగే నష్టాన్ని నివారించడం, పర్యావరణానికి ముప్పు కలిగించే సమస్యలను ఎదుర్కోవడంచేయాలి. సాధారణంగా అడవులు జీవ వైవిద్యానికి అండగా ఉంటాయి, వన్యప్రాణులకు నివాసాన్ని కలుగజేస్తున్నాయి. అంతేకాకుండా అడవులు ఔషధ మొక్కల పరిరక్షణను ప్రోత్సహిస్తాయి. పెద్ద మరియు చిన్న ప్రాణుల నివాస స్థలాలకు కలుగుతున్న హానీ జీవవైవిధ్యానికి ప్రమాదంగా పరిణమిస్తోంది. అడవి జంతువులు మన గ్రామాల లోనికి, పట్టణాల లోనికి రావడం చూస్తున్నాము. సామాజిక అడవుల పెంపకం, ఆవాస ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ఉపయోగపడితే అడవుల పెంపకం మొత్తం వాతావరణంలో మార్పు తెస్తుందని, వర్షాలు బాగా కురవటానికి, జీవ వైవిధ్యానికి, నీటి నిర్వహణకు దోహదపడుతుందని గ్రహించగలగాలి.

# వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ఆదేశాల మేరకు విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం జిల్లాలలోని ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు జిల్లా విద్య శిక్షణ సంస్థ భీమునిపట్నం వారి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఇందు కొరకు డైట్ అధ్యాపకులు, విషయ నిపుణ ఉపాధ్యాయులతో ఏర్పరిచిన రిసోర్సు బృందాలచే అవసరమగు మాడ్యుల్ రూపకల్పన జరిగినది. డైట్ అధ్యాపకులు మరియు సబ్జెక్టు నిపుణులు తో కూడిన రాష్ట్ర రిసోర్సు పర్సన్లకు 2023 మే 8 నుండి 10 వ తేదీ వరకు వివిధ సబ్జెక్టుల వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల డైట్లలో జరిగే శిక్షణలో పాల్గొని అనంతరం వివిధ సబ్జెక్టులలో మూడు జిల్లాల నుండి సబ్జెక్టు వారిగా ఎంపికైన రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ జరిగిన పిదప ఎం.టి.ఎస్ (1998, 2018 DSC) ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించడం అవుతుంది. 2023 మే 15 వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు ఐదు స్పెల్స్ లో ఒక్కొక్క స్పెల్ కు ఐదు రోజులు చెప్పున జనరల్ మాడ్యుల్, తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం మొదలగు ఐదు సబ్జెక్టులలో ఇండక్షన్ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా ఈ శిక్షణ పొందవలసి ఉందని డైట్ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం గారు నాయుడు తెలిపారు.

**DISTRICT LEVEL INDUCTION TRAININGS**

| Training Dates | RESOURCE TEAM | Room -I | Room -II | Room -III | COORDINATION / VENUE |
|---|---|---|---|---|---|
| Spell - I : 15.05.2023 to 19.05.2023 - 5 Days | 4 RPs per subject x 5 subjects = 20 RPs per DIET | 50 Participants / 6 RPs | 50 Participants / 6 RPs | 50 Participants / 6 RPs | 13 DIETS ( Erstwhile Districts) |
| Spell - II : 22.05.2023 to 26.05.2023 - 5 Days | | | | | |
| Spell - III : 29.05.2023 to 02.06.2023 - 5 Days | | | | | |
| Spell - IV : 05.06.2023 to 09.06.2023 - 5 Days | | | | | |
| | | + 2 RESERVE | | | |



# వివిధ పాఠశాలలలో పేరెంట్స్ మీటింగులు, ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమాలు








ZPHS, V. Juttada, Pendurthi mandal.



MVDM High School, Visakhapatnam.



GHS, Bheemunipatnam.



ZPHS, Vepagunta, Pendurthi mandal.



MPPS, Bangarayyapeta, Narsipatnam Mandal.



MPUPS, Dharamasagaram, NRPM mandal.



GTWA Girls High School, Srikrishnapuram, ASR dt.



ఏప్రిల్ 29 న పేరెంట్సు మీటింగ్ నిర్వహించి వివిధ పాఠశాలలలో పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు



వెంకునాయుడుపాలెం ప్రాధమిక పాఠశాల 71 వ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర పరీక్షల విభగం డైరెక్టరు శ్రీ దేవానంద రెడ్డి గారిని సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది, మండల విద్యా శాఖాధికారిణి, మండల ఉపాధ్యాయులు



ఎండాడ ఫౌండేషన్ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ డిఈఓ శ్రీమతి చంద్రకళ గారు, ఏ.పి.సి. శ్రీ శ్రీనివాసరావు గారు ,కార్పొరేటర్ ఎల్. అప్పారావు గారు,ఎయమ్ఓ శ్రీ అప్పలనాయుడు గారు, డైట్ లెక్చరర్ శ్రీ గొట్టేటి రవి గారు , క్రమిటీ చైర్మన్, గామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly Magazine**

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY